

మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

బెట్టింగ్ ఆడితే అరెస్ట్ చేస్తాం

- బెట్టింగ్‌కు పాల్పడిన ఇద్దరి అరెస్ట్ : ఎస్పీ
- 'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందన

ఆదిలాబాద్ రూరల్, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్‌లో బెట్టింగ్ నిర్వహిస్తే వారిపై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేస్తామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు. ఆదిలాబాద్ జిల్లాలో యువత ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌కు పాల్పడుతూ బలవుతున్న నేపథ్యంలో.. 'బెట్టింగ్ మహమ్మారి.. యువత పెడదారి' అనే శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో సోమవారం ప్రచురితమైన కథనానికి జిల్లా పోలీసు యంత్రాంగం స్పందించింది. బెట్టింగ్‌పై ఉక్కు పాదం మోపి.. ఆన్‌లైన్‌లో బెట్టింగ్ నిర్వహిస్తున్న ఇద్దరిని అరెస్ట్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ వివరాలను వెల్లడించారు. ఆదిలాబాద్ పట్టణంలోని డైట్ మైదానంలో ఆన్‌లైన్‌లో క్రికెట్ బెట్టింగ్ ఆడుతున్న కచ్‌కంటి గ్రామానికి చెందిన జోగు సాయి కుమార్ అనే యువకుడితో పాటు బెట్టింగ్ నిర్వహిస్తున్న రామాయి గ్రామానికి చెందిన షేక్ సాజిద్‌ను అరెస్ట్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. వీరి వద్ద నుంచి రెండు సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకుని, వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఆన్‌లైన్‌లో బెట్టింగ్ అనేది నిషేధం ఉందన్నారు. ఎక్కడైనా బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిసినా, సమాచారం అందించాలని, వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, సీఐలు సునీల్ కుమార్, కరుణాకర్, ఎస్సైలు, తదితరులు పాల్గొన్నారు.

- నా కుల దేవత నాగ దేవత : ఎస్పీ

ఉట్నూర్: మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఆదివాసీల ఆత్మీయ సమ్మేళనంలో ఎస్పీ అఖిల్ మహాజన్ తన ప్రసంగంలో మొదట సందీర్‌కున్ రామ్ రామ్ అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించి ఆదివాసుల మనసును దోచుకున్నారు. ఎస్పీ మాట్లాడుతూ ఆదివాసీల సంస్కృతీ, సంప్రదాయాలను గౌరవిస్తానని, ఇక్కడి గిరిజనులకు దైవం నాగోబానే కాగా, తన కుల దైవం కూడా నాగోబానే అని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉగాది పండుగ సందర్భంగా ఆకాశవాణి ద్వారా మన్‌కీ బాత్‌లో ఆదివాసీ ఆహారం ఇప్పపువ్వు లడ్డు తయారు చేసిన ఉట్నూర్‌కు చెందిన మహిళలు బాగుబాయి, రేణుకబాయిలను ఆయన శాలువాతో సన్మానించారు. అనంతరం ఆదివాసీ సంఘాల నాయకులు ఎస్పీ అఖిల్ మహాజన్‌ను సన్మానించారు.

'ఉద్యోగి జీవితంలో ఉద్యోగ విరమణ ఓ భాగమే'

ఆదిలాబాద్ రూరల్, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): ఉద్యోగి జీవితంలో ఉద్యోగ విరమణ ఓ భాగమే అని జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్యామలాదేవి పేర్కొన్నారు మంగళవారం ఆదిలాబాద్‌లో ఏర్పాటు చేసిన డీఈవో ప్రణీత ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆమె హాజరై మాట్లాడారు. ఆదిలాబాద్ డీఈవోగా ప్రణీత చేసిన సేవలు గొప్పవని, ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు వారి సమస్యలు పరిష్కరిస్తూ విద్యాభివృద్ధికి కృషి చేశారని ఆమె పేర్కొన్నారు.

బోథ్‌లో నేటి నుంచి మొక్కజొన్న కొనుగోలు ప్రారంభం

బోథ్, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి): బోథ్ మార్కెట్ యార్డులో బుధవారం నుంచి మొక్క జొన్న కొనుగోళ్లను చేపట్టనున్నట్లు సహకార సంఘం సీఈవో గోలి స్వామి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జి.రాజు యాదవ్ తెలిపారు. మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు చేయాలని మొక్కజొన్న పంటకు క్వింటాల్‌కు రూ.2,225 మద్దతు ధర చెల్లించినట్లు వారు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

నేరడిగొండ, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): ఇచ్చోడకు చెందిన అబ్దుల్ ఇర్ఫాన్‌కు మంజూరు అయిన రూ.12 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును మంగళవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మండల కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఇందులో ఇచ్చోడ పీఏసీఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, నేరడిగొండ వీడీసీ చైర్మన్ రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటరమణ, ప్రతాప్ పాల్గొన్నారు.

నార్నూర్: ప్రభుత్వం పరంగా బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు అయిన నార్నూర్ మండలంలోని రాజుల గూడ గ్రామానికి చెందిన కిషన్ ఆడెకు రూ.50 వేల చెక్కును కాంగ్రెస్ మండల అధ్యక్షుడు లోఖండే దేవ్‌రావ్, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ అందజేశారు. ఇందులో జేపీసీ మాజీ చైర్మన్ రాథోడ్ ఉత్తమ్, బిరుజులాల్, సురేష్ ఆడె, నర్సింగ్ మోరే, తదితరులు ఉన్నారు.

తాడ్వాయికి భక్తుల పాదయాత్ర

సోనాల/బోథ్ ఏప్రిల్1 (ఆంధ్రజ్యోతి): బోథ్, సోనాల మండలంలోని సోనాల, కౌట, కనుగుట్ట గ్రామాలకు చెందిన శబరిమాత భక్తులు మంగళవారం కాలినడకన కామారెడ్డి జిల్లా తడ్వాయి ఆశ్రమానికి బయలుదేరి వెళ్లారు. మార్గమధ్యలో భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. ప్రదేశానికి వెళ్తే తగిన పుణ్యం లభిస్తుంది అన్నారు. రామనవమి వరకు శబరిమాత ఆశ్రమానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి సీతారాముల కల్యాణంలో పాల్గొంటామని వారు పేర్కొన్నారు.

'నింధితులపై చర్యలు తీసుకోవాలి'

ఇచ్చోడ, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): ఇంద్రవెల్లి మండలంలోని కేస్లాపూర్ గ్రామంలో గతనెల 27న గోండి ధర్మ గురు హిరసుక్క జెండాలను ధ్వంసం చేసిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని బోథ్ డివిజన్ ప్రధాన్ సమాజ్ సభ్యులు డిమాండ్ చేశారు. మంగళవారం ప్రధాన్ సమాజ్ సభ్యులు ఈ విషయమై ఇచ్చోడ ఎస్సై తిరుపతికి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో

- జైనథ్ మండలం వాగులో సాగు నీటి కోసం తవ్విన బావి



- గుడిహత్నూర్‌లో నీటితడులు అందక ఎండిపోతున్న జొన్న పంట



కదిలిస్తే కన్నీళ్లే..

- జిల్లాలో చేతికొచ్చిన పంటలు చేజారి పోవడంతో అన్నదాతల ఆవేదన
- పంటలను కాపాడుకునేందుకు భగీరథ ప్రయత్నం
- సాగు నీటి కోసం వాగుల్లో బావులను తవ్వుతున్న రైతులు
- యాసంగి పంటల సాగుతో అన్నదాతలకు తీవ్ర నష్టం

ఆదిలాబాద్, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): యాసంగి సీజన్‌లో సాగు చేసిన పంటలను కాపాడుకునేందుకు అన్నదాతలు భగీరథ ప్రయత్నం చేస్తున్నారు. వేసవి ప్రారంభంలోనే సాగునీటి కోసం అల్లాడుతున్నారు. ఇప్పటికే కొంత మంది రైతుల పంటలు ఎండిపోవడంతో మిగిలిన పంటలను కాపాడుకునేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. ప్రస్తుతం ఏ రైతును కదలించిన కన్నీళ్లే పెట్టుకుంటున్నారు. జిల్లాలో రికార్డు స్థాయిలో 42 డిగ్రీల వరకు పగటి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో భూగర్భజలాలు వేగంగా అడుగంటుతున్నాయి. మార్చి చివరి వరకు జిల్లా సగటు భూగర్భ జల మట్టం 8.68 మీటర్లకు పడిపోయింది. అలాగే ఇచ్చోడ మండలంలో భూగర్భజలాలు పూర్తిగా అడుగంటుక పోయాయి. గాదిగూడ మండలంలో 19.10, గుడిహత్నూర్‌లో 14.20, బోరజ్ మండలంలో 13.65 మీటర్ల లోతులోకి భూగర్భజలాలు పడిపోయినట్లు అధికారి క లెక్కల ప్రకారం తెలుస్తుంది. వానాకాలం సీజన్ ముగిసిన తర్వాత వర్షప్రభావం లేకపోవడంతో తొందరగానే భూగర్భజలాలు అడుగంటినట్లు అధికారులు చెబుతున్నారు. దీంతో చెరువులు, కుంటలు, వాగులు అడుగంటుక పోతున్నాయి. ప్రస్తుతం జిల్లాలో జొన్న, మొక్కజొన్న, గోధుమ, కూరగాయల పంట లను సాగు చేస్తున్నారు. అసలే జిల్లాలో నీటి వనరులు అంతంతమాత్రంగా ఉన్నాయి. అక్కడక్కడ బోరుబావుల కింద రైతులు పంటలను సాగు చేశారు. బోరుబావులు కూడా ఎత్తిపోవడంతో ఏమి చేయలేని పరిస్థితి ఎదురవుతుంది. ఏప్రిల్ 15 వరకు దాదాపుగా యాసంగి పంటలు పూర్తి స్థాయిలో చేతికొచ్చే అవకాశం ఉంది. కానీ మార్చి చివరి నాటికే సాగునీటి కష్టాలు తప్పడం లేదు. దీంతో ఎండుతున్న పంటలను చూసి అన్నదాతలు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. కనీసం పెట్టిన పెట్టుబడులు కూడా చేతికొచ్చేలా లేవని వాపోతున్నారు. పంటలను కాపాడుకునేందుకు పలు రకాల ప్రయత్నాలు చేస్తున్నా ప్రయోజనం లేదంటున్నారు. మొత్తానికి యాసంగి పంటల సాగుతో జిల్లాలో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది.

కళ్లముందే ఎండుతున్న పంటలు

ఎన్నో ఆశలతో యాసంగి పంటలను రైతులు సాగు చేశారు. మండిపోతున్న ఎండలకు కళ్లముందే పంటలు ఎండుముఖం పడుతున్నాయంటూ అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజురోజుకూ పెరిగిపోతున్న ఉష్ణోగ్రతల తీవ్రతతో నేలలు తేమను కోల్పోయి పంటలు నిలువెత్తున ఎండిపోతున్నాయి. ఒకటి, రెండు తడులు అందిస్తే పంటలు చేతికొచ్చే అవకాశం ఉన్నా.. అందుబాటులో సాగునీరు లేక పంట పొలాలు బీటలు వారుతున్నాయి. కొన్ని గ్రామాల్లో ఎండిన పంటలను పశువులకు మేతగా వదిలేస్తున్నారు. సమీపంలో ఉన్న వాగులు, ఒర్రెలపై ఆధారపడి రైతులు పంటలను సాగు చేశారు. అయితే మార్చిలోనే ఒర్రెలు, చెరువులు, కుంటలు అడుగంటి కనిపిస్తున్నాయి. భూగర్భజలాలు వేగంగా పడిపోతున్నాయి. ఎండుతున్న పంటలను చూసి చేసిన కష్టమంతా వృధాగా మారడంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇటీవల తలమడుగు మండలంలో ఎండిన పంటలను చూసి తట్టుకోలేక ఓ రైతు తీవ్ర మనోవేదనతో ఆత్మహత్యకు పాల్పడిన ఘటన జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

అదనంగా ఆర్థిక భారం

యాసంగి పంటలను కాపాడుకునేందుకు ప్రయత్నాలు చేయడంతో రైతులపై అదనంగా ఆర్థిక భారం పడుతోంది. ఇప్పటికే అప్పు చేసి పంటలను సాగు చేశారు. చేతికొచ్చే సమయంలోనే నీటితడులు అందక దిగుబడులు తగ్గముఖం పడుతున్నాయని వాపోతున్నారు. పంట నాణ్యత కూడా దెబ్బతిని నష్టపోవాల్సి వస్తుందని పేర్కొంటున్నారు. అయితే అప్పుడే వాగుల్లో నీటి

(తరువాయి 6వ పేజీలో...)

ఈ ఫొటోలో కనిపిస్తున్న.. రైతు పేరు శీలం రామన్న. ఆదిలాబాద్ రూరల్ మండలం భీం సారి గ్రామం. ఈ రైతు తన కున్న 10 ఎకరాలలో జొన్న పం టను సాగు చేశాడు. సాగునీటి ఇబ్బందులతో పొట్ట దశలో ఉన్న జొన్న పంటను జిల్లా కేంద్రంలో పశువులకు పచ్చి మేతగా అమ్ముకుంటున్నాడు. ఇలా నిత్యం ఎంతో కొంత ఆదాయం వస్తుందని రైతు పేర్కొంటున్నాడు. దాదాపుగా రెండు ఎకరాల వరకు పంట ఎండిపోయే అవకాశం ఉందని చెబుతున్నాడు.



జొన్న పంటను పశువులకు పచ్చిమేతగా అమ్ముకుంటున్న రైతు



తలమడుగులో పంటలకు నీరందించేందుకు వాగులో బావులు ఇలా..

ఇలాంటి పరిస్థితులు ఎప్పుడూ చూడలేదు

: మడావి భీంరావు, రైతు, బీంపూర్ మండలం



వేసవి కాలం ప్రారంభంలోనే ఇంత ఘోరమైన పరిస్థితులు ఎప్పుడూ చూడలేదు. రోహిణి కాలంలోనే బోరుబావులు అడుగంటులు చూశాం. కానీ మార్చిలోనే బోరుబావుల్లో నీళ్ల లేక పంటలు ఎండిపోతున్నాయి. చెరువులు, కుంటల్లో కూడా నీళ్ల లేకపోవడంతో ఏమీ చేయలేని పరిస్థితి ఎదురవుతోంది. పంటలు పండితేనే అప్పులు తీర్చే పరిస్థితి ఉంటుంది. పంటలు పండక, పెట్టుబడులు నిండక నష్టపోవాల్సి వస్తుంది.

చేతికొచ్చిన పంటలు ఎండిపోతున్నాయి

: కాటిపెల్లి వినోద్‌రెడ్డి, రైతు, తలమడుగు మండలం



చేతికొచ్చిన జొన్న, మొక్కజొన్న పంటలు ఎండిపోతున్నాయి. రాత్రీ, పగలు పంటచేనులోనే పంటలకు నీరందించేందుకు ప్రయత్నం చేస్తున్నా.. ఫలితం కనిపించడం లేదు. మరో నాలుగైదు రోజుల్లో పూర్తిగా పంటలు ఎండిపోయే ప్రమాదం ఉంది. ఇప్పటికే జొన్న, మొక్కజొన్న పంటను పశువులకు మేతగా వాడుతున్నాం. బోరుబావుల్లో నీళ్ల అడుగంటుక పోవడంతో ఇబ్బందిగా మారింది. ఇప్పటికే కొంతమంది రైతుల బోరుబావులు పూర్తిగా ఎండిపోయాయి.

రేషన్ షాపుల ద్వారా నాణ్యమైన సన్న బియ్యం

- సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- రేషన్ దుకాణాల ఎదుట క్యూకట్టిన లబ్ధిదారులు

ఆదిలాబాద్ రూరల్, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): పేదలకు పౌష్టికాహారం అందించడంలో భాగంగా రేషన్ షాపుల ద్వారా నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేస్తోందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అధికారులతో కలిసి ప్రారంభించారు. పట్టణంలోని శాంతినగర్‌లోని రేషన్ నంబర్ 32 లో సరకులు, రేషన్ కార్డు దారుల వివరాలను డీలర్ దీకొండవార్ విశ్వనాథ్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజల్లో మాట్లాడి ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాజీవ్ యువ శక్తి పథకంలో దరఖాస్తు చేసుకున్నారా? లేదా? అని అడిగి తెలుసుకుని చేయని వారు ఏప్రిల్ 15 లోపు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆరు గ్యారంటీల్లో భాగంగా పేదలకు రేషన్ బియ్యం రేషన్ దుకాణాల ద్వారా అందిస్తుందన్నారు. గతంలో దొడ్డు బియ్యం ఇవ్వడంతో తీసుకోవడానికి ముందుకు రావడం లేదని గమనించిన ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిందన్నారు. ఉగాది పర్వదిన సీఎం ఈ పథకాన్ని ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి జిల్లాలోని అన్ని రేషన్ దుకాణాల్లో పంపిణీ చేపట్టామన్నారు. దీన్ని వల్ల ప్రభుత్వంతో పాటు లబ్ధిదారులకు పలు రకాల లాభాలున్నాయని వివరించారు. బియ్యం అక్రమ రవాణను అడ్డుకోవడంతో పాటు పేదలకు సన్న బియ్యం అందించడంతో అది సద్వినియోగం అవుతుందన్నారు. ప్రజాపాలనలో రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్న వారి విచారణ పూర్తి అయిందన్నారు. త్వరలోనే ప్రభుత్వం వాటిని అందించే అవకాశాలున్నాయన్నారు. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి వైపు మళ్లేందుకు ప్రభుత్వం రాజీవ్ యువ శక్తి ద్వారా రుణాలను అందిస్తుందన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాల్లో హార్డ్ కాపీలను అందించాలన్నారు. ఇప్పటి వరకు దరఖాస్తులు చేసుకుని వారి కోసం ప్రభుత్వం మరో అవకాశంగా గడువును ఈనెల 5 నుంచి 15కు పొడిగించిందన్నారు. ఆన్‌లైన్‌లో కాకుండా నేరుగా ఎంపీడీఓ, మున్సిపల్ కార్యాలయాల్లో దరఖాస్తులు అందించవచ్చని, వారి కోసం ప్రత్యేకంగా అక్కడ హెల్ప్ డెస్క్‌ను కూడా ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామల దేవి, ఆర్డీవో వినోద్ కుమార్, అర్బన్ తహసీల్దార్ శ్రీనివాస్, సివిల్ సప్లయ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ఇచ్చోడలో సంతోషంగా సన్నబియ్యం తీసుకుంటున్న వృద్ధురాలు

ఉట్నూర్: ఉగాది కానుకగా పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బొజ్జుపటేల్ మంగళవారం మండల కేంద్రంలోని షాప్ నెంబర్ టూ లో ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ తెల్లరేషన్‌కార్డులు ఉన్న ప్రతి ఒక్కరికి నేటి నుంచి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్లు అమృతలాల్, ప్రేమ్‌నివాస్, మండల పార్టీ అధ్యక్షుడు ఖయ్యుమ్, మహమ్మద్ ఇక్బాల్, లింగంపల్లి చంద్రయ్య, రాజేశ్‌నాయక్, కొత్తపల్లి మహేందర్, మాజీ సర్పంచ్‌లు మరుసుకోల తిరుపతి, జాదవ్ జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

నేరడిగొండ: ప్రజలందరూ కూడా ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టిందని, ఈ సన్నబియ్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో గల డీఆర్ డిపోలో సన్నబియ్యం కార్యక్రమాన్ని తహసీల్దార్ కలీంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడారు. ఇందులోలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, మాజీ సర్పంచ్ పెంట రమణ, విడిసి చైర్మన్ రవీందర్ రెడ్డి, గులాబ్, ప్రతాప్, సంతోష్, నాగోరావ్ తదితరులున్నారు.

ఇచ్చోడ: ఇచ్చోడ మండలంలో మంగళవారం సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అధికారులు, నాయకులు ప్రారంభించారు. మండల కేంద్రంలో చౌకదరల దుకాణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పేద ప్రజలకు రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేయ తలపెట్టిన సన్నబియ్యం కార్యక్రమాన్ని తహసీల్దార్ సత్యనారాయణ, డీటీ రామారావ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కాగా, సన్న బియ్యం కోసం రేషన్ షాపుల ముందు లబ్ధిదారులు క్యూ కట్టారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నిమ్మల ప్రీతంరెడ్డి, రేషన్ డీలర్ రాజేశ్వర్, మాజీ సర్పంచి సునీత, ఉపసర్పంచి లోక శిరీష్‌రెడ్డి, ఎంపీటీసీ శివకుమార్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అలాగే, రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల ప్రయోజనం కోసం సన్న బియ్యం పంపిణీ చేస్తోందని నాయబ్ తహసీల్దార్ పవార్ హీరాలాల్ అన్నారు. మంగళవారం బజార్‌హత్నూర్‌లో మండల కేంద్రంలోని రేషన్ దుకాణం 3లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ నూర్ సింగ్, డీలర్ జగదీష్, నాయకులు నర్సయ్య, విఠల్, తదితరలు పాల్గొన్నారు.

బోథ్: ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డు పైన సన్నబియ్యాన్ని పంపిణీ చేయడం పట్ల హర్షం వ్యక్తపరుస్తూ రేషన్ బియ్యం లబ్ధిదారులతో కలిసి మండల కేంద్రంలోని రేషన్ దుకాణం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జి రాజు యాదవ్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజల కోసం సన్నబియాన్ని పంపిణీ చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పి. చంటి, డైరెక్టర్లు ఉన్నారు.

జైనథ్: రాష్ట్రంలో అధికారంలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా అందిస్తున్న సన్న బియ్యాన్ని వినియోగదారులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఆత్రం నారాయణ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని రేషన్‌షాపు ఒకటిలో అధికారులు నాయకులతో కలిసి సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జైనథ్ ఆలయ కమిటీ చైర్మన్ అడ్డిరూకేష్‌రెడ్డి, గ్రామ మాజీ ఉప సర్పంచ్ గడ్డం జగదీశ్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు స్వామియాదవ్, మహిమూద్, నాయకులు సామజగదీశ్‌రెడ్డి, ఎస్.వెంకన్నతో పాటు జైనథ్ గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

సోనాల: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశ పెట్టిన సన్నబియ్యం పథకాన్ని మండలంలోని రేషన్ దుకాణాల్లో మంగళవారం తహసీల్దార్ మల్లేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రేషన్ కార్డుదారుల ప్రతి ఒక్కరికి వేలిముద్ర తీసుకుని సన్నబియ్యని అందించారు. ఇందులో అనిల్, రమేష్, బోజన్న, పోతన్న,రాము, నరోతంరెడ్డి, అమృతరావు తదితరులు పాల్గొన్నారు.

గుడిహత్నూర్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని మండల కేంద్రంలోని రేషన్ షాప్‌లో మంగళవారం డిప్యూటీ తహసీల్దార్ ఆర్ భాగ్యలక్ష్మీ ప్రారంభించి లబ్ధిదారులకు అందజేశారు. ఈ పథకం ద్వారా అర్హత గల కుటుంబాలకు నాణ్యమైన బియ్యం ప్రభుత్వం అందిస్తోందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ అరుణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



బోథ్‌లో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు



శాంతినగర్‌లో సన్న బియ్యం పంపిణీని ప్రారంభిస్తున్న కలెక్టర్ రాజర్షి షా



ఉట్నూర్‌లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్



నేరడిగొండలో సన్న బియ్యం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్



నార్నూర్‌లో కాంగ్రెస్, బీజేపీ నేతల మధ్య మాటల యుద్ధం

సన్న బియ్యం సాక్షిగా కాంగ్రెస్, బీజేపీ రగడ

నార్నూర్, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): అధికార కాంగ్రెస్ ప్రభుత్వం పేద కుటుంబాలకు అన్న మాట ప్రకారం సన్న బియ్యం ఇచ్చే కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి ఉగాది పండుగ రోజున ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన సంగతి అందరికీ తెలిసిదే. మండల కేంద్రంలోని పౌర సరఫరాల దుకాణం 1 వద్ద మంగళవారం సన్న బియ్యం పంపిణీ ప్రారంభోత్సవ సందర్భంగా కాంగ్రెస్, బీజేపీల మధ్య మాటల యుద్ధం చోటు చేసుకుంది. మేము ప్రారంభిస్తామంటే మేము అంటూ రెండు పార్టీల నాయకులు వాదులాడుకున్నారు. కాగా, బీజేపీ మండల అధ్యక్షుడు బిక్కు రాథోడ్ స్థానిక తహసీల్దార్ రాజలింగుతో పలు అంశాలపై మాట్లాడారు. కేంద్రంలో అధికారం ఉన్న ప్రభుత్వం 5 కిలోలు బియ్యం ఇస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం కేవలం కిలో మాత్రమే ఇస్తోందని అన్నారు. పైగా దేశ ప్రధాని ఫొటో లేదని అన్నారు. ప్రొటోకాల్ పాటించకుండా ఎలా కార్యక్రమాన్ని నిర్వహిస్తారని అని ఆయన సందేహం వ్యక్తం చేశారు. దీంతో చివరకు తహసీల్దార్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు చలుర్కర్ ప్రకాష్, రమేష్, కాంగ్రెస్ నాయకులు దేవరావు, బ్రిజ్‌లాల్, షేక్ మొహమ్మద్, కరీం ఖాన్ పాల్గొన్నారు.



పాదయాత్రలో పాల్గొన్న సేవాలాల్ భక్తులు

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత : ఎమ్మెల్యే అనిల్

మావల, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పేర్కొన్నారు. నార్నూర్ మండలం నుంచి పాదయాత్ర చేపట్టిన సేవాలాల్ దీక్షపరులు మంగళవారం జిల్లాకేంద్రానికి చేరుకున్నారు. మావల బైపాస్ వద్ద వారికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, డాక్టర్ క్రాంతి కుమార్‌లు ఘన స్వాగతం పలికారు. ఈ మేరకు పాదయాత్ర భక్తులకు ఎమ్మెల్యే అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. గురు ప్రేమ్‌సింగ్ మహారాజ్ ఆధ్వర్యంలో సాగుతున్న యాత్ర మహారాష్ట్రలోని పౌర దేవి ఆలయంలో దీక్షను విరమించనున్నారని తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సామూహిక పాదయాత్ర పవిత్రమైందన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ దీక్షపరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

బార్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

ఉట్నూర్, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): ఉట్నూర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టుబార్ అసోసియేషన్ కార్యవర్గం ఇటీవల ఎన్నిక కాగా మంగళవారం ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఎన్నికల అధికారి కూడలి అశోక్ ఆధ్వర్యంలో అధ్యక్షుడిగా బాపురెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జయవంతురావు, ఉపాధ్యక్షుడిగా బానోత్ జగన్‌నాయక్, కోశాధికారిగా కె.శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీగా చీమనాయక్, క్రీడా కార్యదర్శిగా తిరుపతి, కార్యవర్గ సభ్యులుగా రామరావు, పవార్ వసంతరావులు ప్రమాణ స్వీకారం చేశారని ఆయన పేర్కొన్నారు.

చలో జోడెన్‌ఘాట్‌కు తుడుందెబ్బ పిలుపు

ఉట్నూర్, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర మహాసభలను ఏప్రిల్ 12, 13, 14 తేదీలలో కొమురంభీం, ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం కొమురంభీం యుద్ధభూమి జోడెన్‌ఘాట్‌లో విజయవంతం చేయాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ గోడంగణేష్ పిలుపునిచ్చారు. మంగళవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని కొమురంభీం ప్రాంగణంలో ఉన్న కొమురంభీం విగ్రహం వద్ద చలో జోడెన్‌ఘాట్ కరపత్రాలను విడుదల చేశారు. ఇందులో రాష్ట్ర కోకన్వీనర్ గోడం నగేష్, జిల్లా మేడి మేస్రం దుర్గు పటేల్, జిల్లా అధ్యక్షుడు పెందూరు దాదిరావు, సలాందేవురావు, సలాం శ్యాంరావు, పెందూరు అమృత్, కుమ్ర సోనేరావు, కొడప నగేష్, ఉయిక సుదర్శన్, పుర్క బాపురావ్, గోడం రేణుక, పెందూరు పుష్పరాణి, వెట్టి మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

'ఆలయ అభివృద్ధికి సహకరించండి'

సోనాల, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): సోనాల గ్రామానికి చెందిన శ్రీ రాజరాజేశ్వర ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను నేరడిగొండలోని తననివాసంలో కలిసి పలు సమస్యలను వివరించారు. రాజరాజేశ్వర ఆలయానికి అభివృద్ధి చేయాలని కోరారు. ఆలయానికి ఎమ్మెల్యే తనవంతు సహకారం రూ.21వేలు నగదును అందించినట్లు మునుముందు మరిన్ని అభివృద్ధి పనులు చేపడతానని హామీ ఇచ్చినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఇందులో అభిలాష్, సుధీర్‌రెడ్డి, చిన్నయ్య, మహేశ్, కమిటీ సభ్యులు, తదితరులున్నారు.

పేదలకు సన్న బియ్యం అందించడమే లక్ష్యం

● ఇంద్రవెల్లి తహసీల్దార్ ప్రవీణ్ కుమార్

ఇంద్రవెల్లి, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): పేద ప్రజలందరికీ నాణ్యమైన సన్న బియ్యాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖడే ఉత్తం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రేషన్ షాపుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని తహసీల్దార్ ప్రవీణ్ కుమార్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తెల్ల రేషన్ కార్డు గల కుటుంబాలకు మంచి పౌష్టికరమైన ఆహారాన్ని అందించాలనే సదుద్దేశంతో సన్న బియ్యం పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ షాపు డీలర్లు రాథోడ్ తావు సింగ్, రాథోడ్ మనోజ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సోమోరే నాగోరావు, జెలంట్ మారుతి, గాయక్ వాడ్ దిలిప్, సోన్ కాంబ్లే జితేందర్, ఎండీ మసుద్, ఎండీ జహీర్, తదితరులు పాల్గొన్నారు.



నిపానిలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న తహసీల్దార్ నలంద ప్రియ

బోథ్: ప్రభుత్వ పరంగా పంపిణీ అవుతున్న రేషన్ బియ్యం లబ్ధిదారులు దుర్వినియోగం చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని స్థానిక శాసన సభ్యుడు జాదవ్ అనిల్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని ఐదవ నెంబర్ రేషన్ షాపులో రేషన్ బియ్యం ప్రారంభం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ లబ్ధిదారుడు సన్న బియ్యాన్ని వినియోగించాలని కోరారు. అనంతరం మండల కేంద్రంలో మానసం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. సేవా దృక్పథంతో చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. చలివేంద్రం ఏర్పాటుకు కృషిచేసిన సొసైటీ అధ్యక్షుడు మానసం అనిల్‌ను అభినందించారు.



ఇంద్రవెల్లిలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్

భీంపూర్: మండలంలోని నిపాని రేషన్ షాపులో మంగళవారం తహసీల్దార్ నలంద ప్రియ సిబ్బంది నాయకులతో కలిసి అర్హులైన ప్రజలకీ సన్న బియ్యం పంపిణీ చేశారు. ఇక నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రతినెలా దొడ్డు బియానికి బదులుగా సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు.



కుంటాలలో భీంరావును సన్మానిస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్



దేగామాలో సంజీవరెడ్డి దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, గ్రామస్థులు

ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి విరమణ తప్పనిసరి

● బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి అని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. మంగళవారం మండలంలోని కుంటాల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న దేగావత్ రోజా భీంరావు ఉద్యోగ విరమణ కార్యక్రమం కుంటాల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే దేగావత్ భీంరావుకు ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ డీడీ జాదవ్, ఏఎంసీ ఉపాధ్యక్షుడు ఆడే వసంత్‌రావు, రాజశేఖర్‌రెడ్డి, అంబాజీ పీజీ హెడ్ మాస్టర్ ఫోరమ్ రాష్ట్ర కార్యదర్శి ఆత్రం భాస్కర్, పీజీ హెచ్‌ఎం గుగ్లోత్ అంబారావు, కృష్ణ, మురళీధర్, ఉపాధ్యాయులు, గ్రామస్థులు, తదితరులు ఉన్నారు.

● 'ఆదివాసీల ఆప్యాయత, అభిమానం మర్చిపోలేనిది'

తలమడుగు: ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు, పదోన్నతులు, పదవి విరమణ సహజమైనప్పటికీ విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేసినప్పుడే గుర్తింపు లభిస్తుందని రిటైర్డ్ ఉపాధ్యాయుడు ముసుకు సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం దేగామా పాఠశాలలో విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన ఉపాధ్యాయున్ని గ్రామస్తులు పాఠశాల విద్యార్థులు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గిరిజనుల సాంప్రదాయద్ధంగా డోలు వాయిద్యాలు అలంకరించిన ఎడ్లబండిపై గ్రామంలో ఊరేగింపు నిర్వహించి భజా భజంత్రీలతో నృత్యాలు చేస్తూ పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుడు సంజీవరెడ్డి కుటుంబ సభ్యులను పాఠశాల విద్యార్థులు, గ్రామస్తులు సాగనంపారు. ఈ కార్యక్రమంలో టీయూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మ లచ్చిరాం, జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి ఎం.జలందర్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి రామారావు, ప్రముఖ న్యాయవాది, విద్యా సంస్థల అధినేత ముస్కు లింగారెడ్డి, సామాజిక కార్యకర్త ముడుపు మౌనిష్‌రెడ్డి, ఎంఈవో వెంకట్‌రావు, రిటైర్డ్ తహసీల్దార్ బండాల రాంరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, త్రయంబకరావు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కదిలిస్తే కన్నీళ్లే..

(5వ పేజీ తరువాయి...)

ప్రవాహం అడుగంటుక పోవడంతో బావులను తవ్వుతూ పంటలను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. కిలోమీటర్ల మేర పైపులైన్లు వేస్తూ సాగునీటిని తరలిస్తున్నా రు. ఇప్పటికే పలువురు రైతులు వాగుల్లో బావులు తవ్వి విద్యుత్ మోటార్ల ద్వారా పంటలకు సాగునీటిని అందిస్తున్నారు. బావుల తవ్వకంతో అదనంగా ఆర్థిక భారం అవుతుందని అన్నదాతలు వాపోతున్నారు. మరో పక్షం రోజుల వరకు వాగుల్లో తవ్విన బావులు కూడా ఎండిపోతే పరిస్థితి ఏమిటన్న ఆందోళన వ్యక్తమవుతుంది. నల్లరేగడి నేలల్లో తేమ ఎక్కువగానే కనిపిస్తున్నా.. చలకలు, బర్కం భూముల్లో మాత్రం నిత్యం పంటలకు నీటితడులు అందిస్తున్న ఎండల తీవ్రతకు రోజుల వ్యవధిలోనే నేలలో తేమ ఆవిరవుతోందని అన్నదాతలు పేర్కొంటున్నారు.

రిమ్స్‌లో మెరుగైన సేవలు : డైరెక్టర్

ఆదిలాబాద్ రూరల్, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): రిమ్స్ సూపర్ స్పెషలిటీ ఆస్పత్రిలో మెరుగైన సేవలను అందిస్తు వివిధ రకాల స్పెషలిస్టులను అందుబాటులోకి తీసుకువస్తున్నామని రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ అన్నారు. మంగళవారం సూపర్‌స్పెషలిటిలో మెడికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ ఓపీ సేవలను ఆయన ప్రారంభించారు. ఇటీవల ఈ విభాగంలో డాక్టర్ రాథోడ్ వివేక్‌ను నియమించడంతో సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఇప్పటికే న్యూరో, పిడియాట్రిక్, యురాజీ, ఈఎన్టీ, క్యాన్సర్, ప్లాస్టిక్ సర్జరీ లాంటి సేవలు అందుబాటులో ఉన్నాయని రిమ్స్ డైరెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ అశోక్, ఆర్‌ఎంవో చంపత్‌రావ్, రేడియాలజిస్ట్ కల్యాణ్ రెడ్డి, వైద్యులు నాగరాజు, జక్కుల శ్రీనివాస్, సత్యనారాయణ, దేవిదాస్, కార్తీక్ పాల్గొన్నారు.

అర్ధరాత్రి ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ

ఉట్నూర్, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సోమవారం అర్ధరాత్రి ఎమ్మెల్యే వెడ్మబొజ్జుపటేల్ ఆకస్మికంగా సందర్శించి, తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అన్ని వార్డుల్లో తిరుగుతూ చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించారు. ఓ రోగి ఆరోగ్యం విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం ఆ రోగిను అంబులెన్స్ ద్వారా జిల్లాకేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా డాక్టర్లతో మాట్లాడి రోగుల ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు. ఆసుపత్రిలో అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉండే విధంగా డాక్టర్లు, సిబ్బంది చూసుకోవాలన్నారు.


వాంతులు, విరేచనాలతో ఉపాధి కూలీ మృతి

ఉట్నూర్, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): ఉట్నూర్ మండలంలోని పులిమడుగు గ్రామ పంచాయతీ పరిధిలో అందోలికి చెందిన ఉపాధి హామీ కూలీ పారేకర్ (34) వాంతులు, విరేచనాలు చేసుకుని మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. గత మూడు వారాలుగా తన భార్య సోనాలితో కలిసి ఉపాధి పనులకు వెళ్తున్నాడు. అయితే మంగళవారం మధ్యాహ్నం వరకు కూడా పనులు చేసి ఇంటికి వచ్చిన పారేకర్ స్నానం చేసి భోజనం చేసి పడుకున్నాడని, కొద్ది సేపటికి వాంతులు విరోచనాలు చేసుకుని చాతిలో నొప్పి వస్తుందని కుటుంబ సభ్యులకు తెలుపగా ఇంద్రవెల్లిలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్సలు అందించిన అనంతరం జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి తరలించేలోపు మృతి చెందాడని మాజీ సర్పంచ్ సరితశ్రీనివాస్ తెలిపారు. ఎండ తీవ్రత ఉండడం వల్లనే మృతి చెంది ఉంటాడని భావిస్తున్నారు. మృతుడికి ముగ్గురు సంతానం ఉన్నారు.

దీపాయిగూడలో జొన్న పంట దగ్ధం

జైనథ్, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని దీపాయిగూడ గ్రామానికి చెందిన ఎలాల్ గిరిధర్‌రెడ్డి అనే రైతు పంట పొలంలో మంగళవారం అగ్ని ప్రమాదంతో జొన్న పంట పూర్తిగా దగ్ధం అయ్యింది. గ్రామస్థుల వివరాల ప్రకారం.. వేసవి పంట పొలాల్లో పనుల్లో భాగంగా పంట పొలాలకు ఉన్న దూరల(గట్లు)కు అగ్గిపెట్టి చదును చేస్తున్నారు. ఈ క్రమంలో ఎలాల్ గిరిధర్‌డ్డికి చెందిన మూడు ఎకరాల్లో గల జొన్న పంట పూర్తిగా కాలిపోయింది. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా మంటలను ఆర్పివేసింది. కాగతా, సుమారు రూ.1.50 లక్షల పంట నష్టం వాటిల్లిందని గ్రామ మాజీ సర్పంచ్ బొల్లి గంగన్న, ఉప సర్పంచ్ లోకృష్ణారెడ్డి, తదితరులు తెలిపారు.


ముత్యాలమ్మా.. పుష్కరిణిపై ఇంత నిర్లక్ష్యమా !



దిలావర్‌పూర్ ముత్యాలమ్మ దేవాలయం ఇన్‌సెట్‌లో నిరాదరణకు గురవుతున్న అమ్మవారి పుష్కరిణి

దిలావర్‌పూర్, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి) : కోరిన వారి కొంగు బంగారమై భక్తుల నీరాజనాలు అందుకునే ముత్యాలమ్మ తల్లి పుష్కరిణి నిర్లక్ష్యానికి గురవుతోంది. ఎంతో ప్రసిద్ధి చెందిన ముత్యాలమ్మను దర్శించు కునేందుకు దిలావర్‌పూర్ గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు వస్తుంటారు. దిలావర్‌పూర్ గ్రామంలో నైతే ప్రతీ ఇంట్లో కనీసం ఒకరికి ముత్యం, ముత్తవ్వ అనే పేరు కలిగిన వారుంటారంటే అతిశయోక్తి కాదు. అమ్మవారు ఎంతో మహిమాన్వితురాలని ఆ తల్లిని మొక్కుకుంటే కోరిన కోరిక నెరవేరుతుందని నమ్ముతారు. ప్రతీ ఆదివారం ఇక్కడ భక్తులు పండుగలు చేస్తారు. ఎంతో ప్రాచీన చరిత్ర ఉన్న ముత్యాలమ్మ పుష్కరిణి చెత్తా చెదారంతో ఉపయోగించేందుకు నోచుకోవడం లేదు. దీంతో అమ్మ వారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులు అసౌకర్యానికి గురవుతున్నారు. పుష్కరిణిలో స్నానమాచరిస్తే చర్మ రోగాలతో పాటు ప్రతికూల శక్తుల ప్రభావం తగ్గుతాయని భక్తులు నమ్ముతారు. అంత పవిత్రమైన పుష్కరిణిలో పూడిక పేరుకు పోయింది. అందులో ఉన్న నీరు మురికిగా మారింది. పవిత్రమైన పుష్కరిణి నిరాధారణకు గురవుతోంది. పూడిక తొలగించి, చుట్టూ కంచె వేస్తే చెత్త రాకుండా చేయాల్సిన అవసరం ఉంది. అమ్మవారి పుష్కరిణి శుభ్రం చేసి అందుబాటులోకి తేవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

పోలీసుల ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ



డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్న మహిళా పోలీసులు

నిర్మల్ రూరల్, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గండి రామన్న దేవాలయం దగ్గరలో రహదారిపై ఎస్సై లింబాద్రి ఆధ్వర్యంలో మహిళా కానిస్టేబుళ్లు లక్ష్మీ, పరిమళ మంగళవారం డ్రంక్ అండ్ డ్రైవ్ వాహన తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించకపోయిన, వాహన అనుమతి పత్రాలు, లైసెన్స్ లేకపోయిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై లింబాద్రి తెలిపారు. ఈ సందర్భంగా రెండు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అగ్నివీర్ సాధించిన యువకుడికి ప్రశంసలు

లక్ష్మణచాంద, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి) : అగ్ని వీర్ ఆర్మీ ఫలితాల్లో విజయం సాధించిన మండలంలోని నర్సాపూర్(డబ్ల్యూ) గ్రామానికి చెందిన బోడ సాకేత్‌ను గ్రామస్థులు మంగళవారం ప్రశంసించారు. శాలువాతో సన్మానించి భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నామన్నారు.

పేదలకు నాణ్యమైన బియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

● ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



దస్తురాబాద్ మండలం బుట్టాపూర్ గ్రామంలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభిస్తున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

దస్తురాబాద్, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి) : పేదలకు నాణ్యమైన బియ్యాన్ని అందించాలనే సంకల్పంతో రాష్ట్రప్రభుత్వం సన్నబియ్యం పథకానికి శ్రీరాం చుట్టిందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని బుట్టాపూర్ గ్రామంలో తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉగాది కానుకగా సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం 50 రూపాయలు ఖర్చుచేసి కొనుగోలు చేసిన సన్న బియ్యాన్ని లబ్ధిదారులకు ఉచితంగా సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, ప్రతిష్టాత్మకంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ యాదవ్ రావు, ఆర్ఐ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుర్గం మల్లేష్, యూత్ అధ్యక్షుడు గుండా నరేష్, నాయకులు రమేష్‌రావు, రంజిత్, రేషన్‌డీలర్ మండల అధ్యక్షుడు కోట శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కడెం మండలం కన్నాపూర్ గ్రామంలో..

కడెం, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కన్నాపూర్ గ్రామంలోని చౌక ధరల దుకాణం- 1 తెల్ల రేషన్ కార్డుల గల కుటుంబాలకు ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ మంగళవారం సన్న బియ్యం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పడిగెల భూమన్న, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ శారద, జిల్లా నాయకులు పొద్దుటూరి సతీష్ రెడ్డి, మండల అధ్యక్షులు మల్లేష్ యాదవ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు శంకర్, నాయకులు మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, రమేష్‌రావు, తక్కల సత్యనారాయణ, చంద్రశేఖర్, బొడ్డు గంగన్న, సలీమ్, గంగారాం, సత్యంచారి, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్ మండల కేంద్రంలోని శాంతినగర్‌లో..

ఖానాపూర్, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని శాంతినగర్‌లో రేషన్‌షాపులో మంగళవారం సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొనికేని దయానంద్, పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్‌లు చిన్నం సత్యం, అంకం రాజేందర్, తహసీల్దార్ సుజాత, తదితరులున్నారు.

సన్నబియ్యం పంపిణీ చేయడం అభినందనీయం

ముథోల్, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి) : ముఖ్యమంత్రి పేదల కొరకు సన్న బియ్యం పంపిణీ చేయడం అభినందనీయమని ముథోల్ ఎమ్మెల్యే రాంరావు పటేల్ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన సన్నబియ్యం కార్యక్రమాన్ని మండలంలోని తరోడా గ్రామంలో మంగళవారం ముథోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్, ఏఎంసీ చైర్మన్ ఆనంద్‌రావు పటేల్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలలో సగం కూడా అమలు చేయడం లేదని ఆరోపించారు. ఎన్నికలకు ముందు సుమారు 420 హామీలను ఇచ్చి ఇప్పుడు అమలు పరచకపోవడం ప్రజలకు మోసం చేయడమేనని ఆరోపించారు. వెంటనే రుణ మాఫీతో పాటు ఇచ్చిన వాగ్దానాలు అన్ని అమలు చేసి ప్రజలకు న్యాయం చేయాలన్నారు. ఈ విషయం గూర్చి చట్ట సభల్లో ప్రస్తావిస్తామన్నారు. ముథోల్ నియోజకవర్గ ప్రజల తరుపున ఎల్లవేళలా అండగా నిలబడుతానన్నారు. రేషన్‌కార్డులో పేర్లు రాలేవని, సిలిండర్‌కు వచ్చే రాయితీ 500లు రావడం లేదని, తదితర విషయాలను గ్రామస్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకవెళ్లారు. భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్‌రావు పటేల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ ఫరూక్ హైమద్, నాయకులు గంగాధర్, నర్సాగౌడ్, మొనాజీ, చిన్నన్న, రవిగౌడ్, ఆర్‌లు నారాయణ పటేల్, సరస్వతీ, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



సన్న బియ్యం పంపిణీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్

కుంటాల మండలంలోని అంబకంటి గ్రామంలో..

కుంటాల, ఏప్రిల్, 1 : (ఆంధ్రజ్యోతి) : కుంటాల మండలంలోని అంబకంటి గ్రామంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పేద ప్రజలకు రేషన్‌షాపుల ద్వారా పంపిణీ చేయ తలపెట్టిన సన్నబియ్యం కార్యక్రమాన్ని ముథోల్ ఎమ్మెల్యే పవార్ రాంరావు పటేల్ ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కమల్ సింగ్, మాజీ ఎంపీపీ రమణ రావు, స్థానిక నాయకులు వెంగల్‌రావు, జక్కుల గజేందర్, తాటి శివ, చిన్నారెడ్డి, డీలర్లు వెంకట్‌రావు, చరణ్, ఎస్ఐ అశోక్, ఉప సర్పంచ్ రమేష్, శేఖర్‌రావు, పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

'సన్న బియ్యం పంపిణీలో కేంద్ర ప్రభుత్వానిదే అగ్రవాటా'

భైంసా, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి): తెల్ల రేషన్‌కార్డుదారులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పంపిణీలో అగ్రస్థానం వాట కేంద్ర ప్రభుత్వానిదేనని ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పాటిల పేర్కొన్నారు. మంగళవారం భైంసాలోని రెండు రేషన్ షాపులలో ముథోల్ మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావ్ పాటిల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ సిందే ఆనంద్‌రావ్ పాటిల్‌లతో కలిసి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బెజ్జంకి ముత్యం రెడ్డి, శంకర్ చంద్రే, బీజేపీ భైంసా పట్టణ కమిటీ అధ్యక్షుడు ఎనుపోతుల మల్లేశ్వర్, తహసీల్దార్ ప్రవీణ్ కుమార్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

సన్నబియ్యం పంపిణీ పథకం పేదలకు వరం

నిర్మల్ రూరల్, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి) : సన్నబియ్యం పంపిణీ పథకం పేదలకు వరమని నిర్మల్ ఏఎంసీ చైర్మన్ భీమ్‌రెడ్డి అన్నారు. మండలంలోని భాగ్యనగర్ గ్రామంలో ఆయన సన్నబియ్యం పంపిణీ మంగళవారం ప్రారంభించారు. సీఎం రేవంత్‌రెడ్డి చొరవతోనే రాష్ట్రంలో పేదలకు సన్నబియ్యం పథకం అమలు జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో నిర్మల్ మాజీ వైస్ ఎంపీపీ విలాస్, కుంట పద్మాకర్, నీలాయిపేట మాజీ సర్పంచ్‌లు సాయన్న, భూమన్న, డిప్యూటీ తహసీల్దార్ విజయ్, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద మండల కేంద్రంలో

లక్ష్మణచాంద, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి) : సన్నబియ్యం అమ్మకూడదని, సద్వినియోగం చేసుకోవాలని నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్‌రెడ్డి మంగళవారం అన్నారు. మండల కేంద్రంలో సన్నబియ్యం పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తహసీల్దార్ జానకి మాట్లాడుతూ... సన్న బియ్యం అమ్ముకుంటే రేషన్‌కార్డులు రద్దు చేస్తామని, కొన్న వారిపైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నిర్మల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓడ్నాల రాజేశ్వర్ మాట్లాడారు. మాజీ జడ్పీటీసీ ఓస రాజేశ్వర్, సర్పంచ్‌లు సురకంటి ముత్యం రెడ్డి, బిట్లింగ్ నారాయణ, అబ్బడి ప్రతాప్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ నర్సారెడ్డి, రేషన్‌డీలర్ కూన పోశెట్టి, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



బియ్యం పంపిణీ చేస్తున్న సోన్ తహసీల్దార్ మల్లేష్



నర్సాపూర్(జి)లో రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తున్న తహసీల్‌దార్ సోమ శ్రీనివాస్

తానూర్ మండలంలో..

తానూర్, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్యకంగా ప్రవేశ పెట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఆయా రేషన్ షాపుల్లో మంగళవారం సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలంలోని బోసి గ్రామంలో భైంసా ఏఎంసీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్‌రావుపటేల్ సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ఉత్తంబాలేరావు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నాగనాథ్, మాజీ సర్పంచ్ ఆనంద్, గ్రామ ప్రజలున్నారు.

సోన్ మండలం బొప్పారంలో..

సోన్, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని బొప్పారం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నటువంటి సన్న బియ్యం పంపిణీని మంగళవారం సోన్ తహసీల్దార్ మల్లేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి చౌక ధరల దుకాణం ద్వారా సన్న బియ్యం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హనుమంతు, శ్రీనివాస్, నరికెల గంగన్న, అంబేకర్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్(జి)లో..

నర్సాపూర్(జి), ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని రేషన్ దుకాణంలో తహసీల్దార్ సోమ శ్రీనివాస్ సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ప్రభుత్వం అందించే పోర్టిఫైడ్ రేషన్‌బియ్యంలో అత్యధిక పోషక విలువలు, విటమిన్లు ఉంటాయన్నారు. మండల నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

సారంగాపూర్ మండలంలో..

సారంగాపూర్, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంతో పాటు స్వర్ణ, జామ్, కౌట్ల, బీరవెల్లి గ్రామాలతో పాటు తదితర గ్రామాల్లో మంగళవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం కార్యక్రమాన్ని సొసైటీ చైర్మన్ ఐరా నారాయణ్‌రెడ్డి ప్రారంభించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాది, ఓలత్రి నారాయణరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బొల్లోజీ నర్సయ్య, రాజ్ మహమ్మద్, సలీమ్, రాజేశ్వర్ రావు, నర్సారెడ్డి, లక్ష్మారెడ్డితో పాటు అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు ఉన్నారు.

పెంబి మండల కేంద్రంలో..

పెంబి, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని రేషన్‌షాప్‌లో తహసీల్దార్ లక్ష్మణ్ సన్నబియ్యం పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నిరుపేదలకు లాభం చేకూర్చేలా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సల్ల స్వప్నిల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తులాల శంకర్, సుతారి రమేష్, మేర నర్సయ్య, తదితరులు ఉన్నారు.


గండిరామన్న ఆలయంపై నిండా నిర్లక్ష్యం!

ఫోకస్

- పర్యవేక్షణ లోపంతో భక్తులకు ఇక్కట్లు
- పాత రశీదులతోనే ప్రత్యేక పూజలు
- నిధుల వినియోగంపై అవినీతి ఆరోపణలు
- రెండు నెలలకోసారి కూడా ఆలయానికి రాని ఈవో



సాయిబాబా ఆలయ ప్రాంగణంలో నందదీప్ వద్ద ధ్వంసమైన అద్దాలు



నిర్మల్‌లోని గండి రామన్న సాయిబాబా ఆలయం

నిర్మల్అర్బన్, ఏప్రిల్1 (ఆంధ్రజ్యోతి): నిర్మల్ పట్టణశివారులోని గండి రామన్న క్షేత్రంలో కొలువుదీరిన సాయిబాబా ఆలయంలో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. నిన్న మొన్నటివరకు భక్తులతో కళకళలాడిన ఇక్కడి ఆలయం అధికారుల నిర్లక్ష్యం కారణంగా కళావిహీనంగా మారుతోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా గత ఏడాది క్రితం ఈ ఆలయాన్ని దేవాదాయ శాఖ పరిధిలోకి చేర్చినప్పటి నుంచి ఆలయ నిర్వహణ పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆలయ ఇన్‌చార్జి ఈవో రెండు నెలలకు ఒకసారి కూడా ఆలయానికి రావడం లేదని చెబుతున్నారు. సదరు అధికారి మంచిర్యాల జిల్లాలో పని చేస్తుండగా నిర్మల్ జిల్లాలోని గండిరామన్న సాయిబాబా ఆలయంతోపాటు అడెల్లి పోచమ్మ ఆలయాలకు ఇన్‌చార్జి ఈవోగా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. దీంతో ఆలయన ఇక్కడి ఆలయానికి ఎప్పుడో ఒకసారి వస్తుండటంతో ఆలయ నిర్వహణ సక్రమంగా నిర్వర్తించడం లేదని అంటున్నారు. వాస్తవానికి ప్రతీ గురువారం ఇక్కడి ఆలయంలో జరిగే పూజలు, ఇతర కార్యక్రమాలకు ఆలయ ఈవో తప్పనిసరిగా హాజరు కావాల్సి ఉంటుంది. కానీ నెలల తరబడి ఈవో పర్యవేక్షణ కొరవడటంతో ఆలయంలో భక్తులకు అవసరమైన సదుపాయాలు అందడంలేదు. ఆలయంలో ఏర్పాటుచేసిన సోలార్ విద్యుత్ వ్యవస్థ గత కొంతకాలంగా పని చేయడం లేదు. దీంతో గతంలో నెలకు వెయ్యి రూపాయల వరకు మాత్రమే వచ్చే కరెంటు బిల్లు ప్రస్తుతం రూ.14 వేల నుంచి 15 వేల వరకు వస్తోంది. లక్షల రూపాయల ఆలయ నిధులను వెచ్చించి ఏర్పాటుచేసిన సోలార్ పవర్ సిస్టంకు కనీసం మరమ్మతులు చేయించి వినియోగంలోకి తెచ్చే నాథుడే లేకుండా పోయారు. అలాగే ఏడాదిక్రితం వరకు ఆలయ పరిసరాలు పచ్చని మొక్కలు, గ్రీనరీతో ఎంతో అందంగా కనిపించేవి. ప్రస్తుతం మొక్కలకు నీరుపోసే వారు కూడా లేకపోవడంతో చెట్లన్నీ ఎండిపోతున్నాయి. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పవిత్రమైన నందదీప్‌లో ఏడాదిలో 365రోజులపాటు వెలగాల్సిన జ్యోతి ప్రస్తుతం నిర్వహణ లేక వెలగడంలేదు. నందదీప్ చుట్టూ ఉన్న అద్దాలు సైతం పగిలిపోయాయి. సాయిబాబా ఆలయం లోపల ఎక్కడచూసినా ఎలుకలు దర్శనమిస్తున్నాయి. సాయిబాబా విగ్రహం చుట్టూ తిరుగుతూ భక్తులకు అందజేసే ప్రసాదాన్ని ముందుగా ఎలుకలే ఆరగిస్తున్నాయంటే ఆలయ నిర్వహణ ఎంత ధారుణంగా తయారైందో అర్థం చేసుకోవచ్చు. దీంతో గత ఆరునెలలుగా ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య కూడా క్రమంగా తగ్గుతూ వస్తోంది.



నిర్వహణ లేక ఎండిపోయిన గ్రీనరీ

అనధికారిక రశీదుల వినియోగం

సాయిబాబా ఆలయాన్ని దేవాదాయశాఖ పరిధిలోకి తీసుకున్న తర్వాత ఆలయంలో జరిపే ఎలాంటి లావాదేవీలకైనా అధికారిక రశీదులు ఇవ్వాల్సి ఉంటుంది. కానీ గత ఏడాది కాలంగా ఇంకా పాత రశీదులనే వినియోగించడంపై అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి. ప్రతీ గురువారం ఆలయంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి భక్తులు విరాళాలు ఇస్తుంటారు. ఒక్క రోజు అన్నదానికి రూ. 6 వేలు కాగా, శాశ్వత అన్నదానానికి రూ. 11 వేలుగా నిర్ణయించారు. అలాగే ద్విచక్ర వాహన పూజకు రూ. 200, ఆటో రిక్షాలకు రూ. 300, కార్లకు రూ. 400, భారీ వాహన పూజలకు రూ.1,000 రశీదును ఇస్తున్నారు. వీటితోపాటు సత్యనారాయణ పూజకు రూ.550, బారసాలకు రూ.1,100, అన్నప్రాసనకు రూ. 250.. ఇలా ఒక్కో సేవకు నిర్ణీత రుసుమును నిర్ణయించారు. అయితే ఆయా సేవలు అందించిన సమయంలో భక్తులకు ఇచ్చే రశీదులపై ఈవో పేరు, సంతకం లేకుండానే పాత రశీదులను ఇస్తుండటంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. భక్తుల నుంచి పెద్దఎత్తున వచ్చేవిరాళాల దుర్వినియోగంపై అనుమానాలు తలెత్తుతున్నాయి.

పెరిగిపోతున్న ఖర్చులు!

ప్రతీ గురువారం నిర్వహించే అన్నదానం కోసం చేసే ఖర్చులు గతంతో పోలిస్తే చాలా ఎక్కువగా ఉండటంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా దేవాదాయశాఖ ఉన్నతాధికారులు స్పందించి ఇక్కడి ఆలయ అభివృద్ధిపై దృష్టి సారించాలని, అలాగే ఆలయ ఈవో క్రమం తప్పకుండా విధులు నిర్వర్తించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అంతేకాకుండా ఇప్పటివరకు జరిగిన అక్రమాలపై విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని భక్తులు వేడుకుంటున్నారు. ఆలయ నిర్వహణలో నిర్లక్ష్యంపై ఈవో రమేష్‌ను వివరణ కోరగా.. తాను నిర్మల్‌తోపాటు మంచిర్యాల, ఆదిలాబాద్ జిల్లాలోని పలు ఆలయాలకు ఇన్‌చార్జి ఈవోగా బాధ్యతలను నిర్వర్తిస్తున్నానని తెలిపారు. ఆయా ఆలయాల్లో శివరాత్రి పురస్కరించుకొని జాతర కార్యక్రమాలు ఉండడంతో నిర్మల్ సాయిబాబా ఆలయానికి సమయం ఇవ్వలేకపోయానని చెప్పారు. ఆలయంలో పాత రశీదులను భక్తులకు ఇవ్వడంపై ఎలాంటి ఇబ్బంది లేదని, ప్రతీదీ లెక్కల్లో చూపుతున్నామని తెలిపారు. అలాగే ఎండలు ఎక్కువగా ఉన్న కారణంగా ఆలయ ప్రాంగణంలోని మొక్కలు ఎండిపోతున్నాయని, ఇకపై రెగ్యులర్‌గా మొక్కలకు నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.



టమాటాలను కోస్తున్న మహిళా రైతు

టమాట రైతుల కష్టాలు తీరేదెలా?

- పడిపోయిన ధరలు
- కూలీ ఖర్చులు కూడా రావడం లేదని రైతుల ఆవేదన

నిర్మల్ రూరల్, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి): టమాట రైతులకు కష్టాలు వీడడం లేదు. టమాట ధర పడిపోవడంతో 30 కేజీల నాణ్యమైన టమాట బాక్స్ కేవలం రూ.100 నుంచి 200కే దళారులు కొనుగోలు చేస్తున్నారు. దీంతో టమాట రైతులు తల్లడిల్లిపోతున్నారు. పెట్టుబడి కాదు కదా కనీసం కూలీ ఖర్చులు కూడా మిగలడం లేదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. టమాట రైతులది ఎప్పుడు విచిత్ర పరిస్థితితే. కొన్నిసార్లు టమాట ధరలు ఆకాశాన్ని తాకేలా ఉంటే.. మరికొన్నిసార్లు నేల చూపులు చూస్తాయి. గత కొద్దినెలల క్రితం రైతులు కేజీ టమాట కిలో ధర రూ.100 నుంచి 250 వరకూ విక్రయించి లక్షలు గడించారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా చాలాప్రాంతాల్లో పంట నష్టం ఏర్పడి డిమాండ్ పెరగడం సరైన సమయంలో పంట దిగుబడి రాకపోవడంతో టమాట కాసులు కురిపించింది. కాగా ప్రస్తుతం టమాట ధరలు దిగివస్తున్నాయి. మార్కెట్‌లో రూ.10 నుంచి 20 మధ్య పలుకుతోంది. ఇది వ్యాపారులు నిర్ణయించిన ధర కాగా రైతులు మాత్రం కేజీ రూ.3 నుంచి 5కే అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పెట్టుబడి కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గిట్టుబాటు ధర లేక రవాణా ఖర్చులు సైతం మిగలడం లేదని రైతులు వాపోతున్నారు. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

టమాట ఆధారిత ఉత్పత్తుల యూనిట్లను ఏర్పాటు చేయాలి

- రాధా పోశెట్టి, టమాట రైతు, ఎల్లారెడ్డిపేట

టమాట ఆధారిత ఉత్పత్తుల తయారీ యూనిట్లను రాష్ట్రంలో ఏర్పాటు చేయాలి. దీనివల్ల టమాటలు ఎక్కువ ఉన్నప్పుడు వాటిని నిల్వ చేయడానికి ఉపయోగపడుతుంది. టమాటల వంటి త్వరగా పాడైపోయే పంటలకు బీమా అమలుచేయాలి.

'సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతిలో పాల్గొనాలి'

నిర్మల్ కల్చరల్, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి) : విప్లవవీరుడు సర్వాయి పాపన్న గౌడ్ 365వ వర్ధంతిలో అందరూ పాల్గొనాలని తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్, మోకు దెబ్బ ప్రధాన కార్యదర్శి సిద్ధిరాములుగౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. అన్ని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పాపన్నగౌడ్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాల వేసి ఘన నివాళులర్పించాలని గౌడ కులస్థులు పిలుపునిచ్చారు.



జలపాతం వద్దకు వచ్చిన స్థానికులతో కలిసి ఫొటో దిగిన ఇంగ్లాండ్ వాసి రాబిన్‌సన్

ఇంగ్లాండ్ టూ ఇండియాకు సొంత వాహనంలో

45వేల కి.మీ. ప్రయాణం

- 18 నెలల సుదీర్ఘ ప్రయాణం
- బోథ్ పరిసరాలు, మర్యాదలు బాగున్నాయని ప్రశంసించిన ఇంగ్లాండ్ వాసి

బోథ్, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి): బోథ్ మండలంలోని పొచ్చెర జలపాతానికి ఇంగ్లాండ్ దేశానికి చెందిన దంపతుల జంట సోమవారం రాత్రి చేరుకొని జలపాతం వద్ద బస చేసి మంగళవారం ఉదయం స్థానిక పరిసరాలను పరిశీలించింది. కుంటాల జలపాతం ఆకర్షణీయంగా ఉందని, పరిసరాలు బాగున్నాయని పేర్కొన్నారు.

- ఏడాదిన్నరగా సుదీర్ఘ ప్రయాణం

ఇంగ్లాండ్ నుంచి పాకిస్థాన్ మీదుగా పంజాబ్, రాజస్థాన్ రాష్ట్రాలను దాటి హైదరాబాద్‌లోని పర్యాటక ప్రాంతాలన్నింటినీ పరిశీలిస్తూ వస్తున్నామని ఇంగ్లాండ్‌కు చెందిన పర్యాటకుడు అలేష్ రాబిన్‌సన్ వివరించాడు. మంగళవారం ఉదయం 8గంటలకు తమవెంట తెచ్చుకున్న వాహనంలో తిరుగు ప్రయాణం అయ్యే సమయంలో 'ఆంధ్రజ్యోతి'తో తన అనుభవాలను పంచుకున్నారు. ఆదిలాబాద్ జిల్లాలోని అందాలు ఆకట్టుకునేలా ఉన్నాయని అన్నారు. తన భార్యతో కలిసి ఇంగ్లాండ్ నుంచి తమసొంత వాహనంపై 23 అక్టోబర్ 2023లో బయల్దేరామని, సుమారు 45వేల కిలోమీటర్ల దూరం ప్రయాణించామని వివరించారు. అయితే భారత దేశంలో పర్యాటక ప్రాంతాలన్నీ చూసివెళ్లాలనే వచ్చినట్లు చెప్పుకొచ్చాడు. ప్రకృతి శోభ, స్థానికుల మర్యాద చాలా బాగున్నాయన్నారు. జలపాతం వద్దకు వచ్చిన స్థానికులతో కలిసి ఫొటోలు దిగారు.

తాంసిలో నీళ్లలొల్లి!

- బిందెడు నీళ్ల కోసం కొట్లాటలు

తాంసి, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలో బిందెడు నీళ్ల కోసం కొట్లాటలు ప్రారంభమయ్యాయి. మండుతున్న ఎండలకు తోడు భూగర్భజలాలు అడగండి పోతుండడంతో నీరు కష్టాలు మొదలయ్యాయి. నీరందించే బోరు సైతం పనిచేయడం లేదు. బిందెడు నీళ్ల కోసం మహిళలు కొట్లాడుకుంటున్న సన్నివేశాలు ఆందోళన కలిగిస్తున్నాయి. పక్షం రోజుల నుంచి మండల కేంద్రంలో తాగునీటి పథకం పూర్తిస్థాయిలో పనిచేయడం లేదు. మిషన్ భగీరథ నీరు సైతం రావడంలేదు. మండల కేంద్రంలో రెండు నీటి ట్యాంకులున్నాయి. అయితే ఒక ట్యాంకు మాత్రమే నిండుతోంది. మరో ట్యాంకుకు నీళ్లు రావడం లేదు. ఈ విషయంలో అధికారులు సైతం పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వెంటనే అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.



నీటి కోసం గొడవపడుతున్న మహిళలు



ఖానాపూర్ ర్యాలీలో ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి, ఎమ్మెల్యే బొజ్జుపటేల్

ఐక్యతతోనే ధర్మ సంరక్షణ సాధ్యం

- పార్టీలకు అతీతంగా ప్రతీ హిందూ ధర్మం కోసం ముందు నడవాలి
- ఖానాపూర్‌లో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి
- వీర హనుమాన్ విజయయాత్రకు స్థానిక ఎమ్మెల్యే బొజ్జు పటేల్‌తో కలిసి హాజరు
- ఖానాపూర్‌లో శ్రీరాముడు, ఆంజనేయ స్వామి విగ్రహాల ఊరేగింపు
- తరలివచ్చిన భక్తులు
- కాషాయమయమైన ఖానాపూర్

ఖానాపూర్, ఏప్రిల్1 (ఆంధ్రజ్యోతి): కులాల పంచాయతీని పక్కనపెట్టి మనమంతా హిందూవులమనే ఐక్యత భావనతో ముందుకు నడిస్తేనే ధర్మ సంరక్షణ సాధ్యమవుతుందని ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి అన్నారు. ఖానాపూర్‌లో విశ్వహిందూ పరిషత్ బజరంగ్‌దళ్‌ల ఆధ్వర్యంలో ఒమన్ తెలంగాణ సమితి అధ్యక్షుడు గుండేటి గణేష్ సహకారంతో మంగళవారం నిర్వహించిన వీరహనుమాన్ విజయయాత్ర కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్‌లతో కలిసి ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక జంగల్ హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీరాముడు, ఆంజనేయ స్వామి భారీ విగ్రహాల ర్యాలీని ప్రారంభించారు. ఎన్టీఆర్ చౌక్‌లో బజరంగ్ దళ్ ధ్వజ ఆవిష్కరణ అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ హిందు ఏ పార్టీలో ఉన్నా పార్టీలకతీతంగా ధర్మం కోసం ముందునడవాలని పిలుపునిచ్చారు. సందర్భం వచ్చినప్పుడు మాత్రమే రాజకీయాలను మాట్లాడాలని ధర్మం కోసం మాత్రం నిరంతరం పరితపించాలన్నారు. దేశం, ధర్మం సంరక్షణ ప్రతీఒక్కరి ప్రథమ కర్తవ్యం కావాలన్నారు. మేమిద్దరం మాకిద్దరు అనే భావనను హిందువులు పక్కనపెట్టాలని పిలుపునిచ్చారు. సంతాన నియంత్రణతో హిందూధర్మం ప్రమాదంలో పడుతోందన్నారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న ఘాతుకాలపై మాట్లాడేందుకు ఏ ఒక్కరికి ఎందుకు మనసు రావడం లేదని ప్రశ్నించారు. హిందువులను ద్వితీయ శ్రేణి పౌరులుగా చూడవద్దని సీఎంని కోరుతున్నానన్నారు. దేశ సంరక్షణ కోసం కేంద్రం ప్రవేశపెట్టనున్న వక్ఫ్‌బోర్డ్ బిల్లును అడ్డుకునేందుకు కొందరు కుట్రలు చేస్తున్నారన్నారు. ఖానాపూర్ లాంటి ప్రాంతాలలో యాక్టివ్‌గా ఉన్న హిందూ కార్యకర్తలపై దాడులు జరిగే ప్రమాదం ఉందని, పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరెన్ని కుట్రలుచేసినా బిల్లుఆమోదం పొందుతుందన్నారు.

సంస్కృతిని కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉంది: ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

దేశంలోనే సంస్కృతి, సంప్రదాయాల సంరక్షణ కోసం 1984 అక్టోబరు 1న బజరంగ్ దళ్ పురుడు పోసుకుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బజరంగ్ దళ్ ఏర్పడిననాటి నుంచే నేటివరకు దేశవ్యాప్తంగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించిందన్నారు. ఆ స్ఫూర్తిని నేటి యువత కొనసాగించాలని పిలుపునిచ్చారు. భిన్నత్వంలో ఏకత్వానికి పెట్టింది పేరుగా భారత దేశం సర్వమతాలకు నిలయమని ఎమ్మెల్యే బొజ్జు స్పష్టంచేశారు. తన మతాన్ని తాను గౌరవించుకుంటూనే పరమతం పట్ల గౌరవాన్ని ప్రదర్శించాలన్నారు. పెరుగుతున్న టెక్నాలజీని వాడుకొని యువతసన్మార్గంలో నడిచే ప్రయత్నం చేయలే తప్పా చెడుమార్గంలోకి వెళ్లకూడదన్నారు. ప్రపంచంలో ఏ దేశంలో లేని సంస్కృతి, సంప్రదాయాలు మన దేశానికి సొంతమన్నారు. మనతాత ముత్తాతలు తెచ్చిన ఈ సంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి యువతరంలో ప్రతీఒక్కరిపై ఉందన్నారు. తనతోపాటు అసెంబ్లీలో రాకేష్‌రెడ్డి ఫైర్ బ్రాండ్‌గా పేరొందారని కొనియాడారు. ఖానాపూర్‌ను అభివృద్ధి చేసేందుకు కేంద్రం నుంచి నిధులు మంజూరు చేయించాలని రాకేష్ రెడ్డిని వేదికపై నుంచి కోరారు.

కాషాయమయమైన ఖానాపూర్

వీర హనుమాన్ విజయయాత్ర ర్యాలీతో ఖానాపూర్ కాషాయమయంగా మారింది. ఈ భారీ ర్యాలీకి ఖానాపూర్, కడెం, పెంబి, దస్తురాబాద్‌నాలుగు మండలాల నుండి రామ భక్తులు భారీగా తరలివచ్చారు. శోభాయాత్రలో హనుమాన్ దీక్ష స్వాములు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.

ఆదివాసీల సంస్కృతిని

భావితరాలకు అందించాలి

- జిల్లాలో మీకోసం కార్యక్రమం అమలు : ఎస్పీ అఖిల్ మహాజన్
- ఆదివాసీల ఆత్మీయ సమ్మేళనం



మాట్లాడుతున్న ఎస్పీ అఖిల్ మహాజన్

ఉట్నూర్, ఏప్రిల్1 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదివాసీ గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ భావితరాలకు అందించాలని పోలీసుశాఖ జిల్లా అధికారి అఖిల్ మహాజన్ అన్నారు. మంగళవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని కొమురంభీం ప్రాంగణంలో ఉన్న పీఎంఆర్సీ సమావేశ మందిరంలో ఆదివాసులతో జిల్లా పోలీసుల ఆత్మీయసమ్మేళనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తాను ఆదిలాబాద్ జిల్లా ఎస్పీగా బదిలీ కాగానే పదిమంది సీనియర్ అధికారులు తనకు ఫోన్‌చేసి మంచి జిల్లాకు వెళ్తున్నావని, అక్కడ బాగా పనిచేసి పేరు తెచ్చుకోవచ్చని అన్నారన్నారు. ఆదివాసుల సంస్కృతి, సంప్రదాయాలు తనకు బాగా నచ్చాయన్నారు. ఐదేళ్ల క్రితం మంచిర్యాల జిల్లాలో పని చేసినప్పుడు దండేపల్లి మండలం గుడిరేవు ఆలయానికి దీపావళి సమయంలో ఆదివాసులు వచ్చి తమ సంస్కృతి, సంప్రదాయాలతో పూజలు చేయడాన్ని చూసి ఆనందపడ్డానన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలోని ప్రజలందరు నమ్మకంగా ఉంటారన్నారు. ఆదివాసులకు న్యాయం చేసే విధంగా వందశాతం కృసి చేస్తానన్నారు. సాంస్కృతి, సంప్రదాయాల రక్షణకు పోలీసుశాఖ తరపున పూర్తి సహకారం అందిస్తామన్నారు. జిల్లాలో కొనసాగుతున్న ఆదివాసీ రాయిసెంటర్ల పనితీరును పరిశీలించడానికి హైకోర్టుకు చెందిన ఒక బృందం రెండునెలల్లో రాబోతుందని అన్నారు. పోక్సోచట్టంపై రాయిసెంటర్ల ప్రతినిధులు గ్రామాలలో యువకులకు అవగాహన కల్పించాలన్నారు. మీకోసం కార్యక్రమాన్ని పోలీసుల ఆధ్వర్యంలో చేపట్టనున్నామని వారానికి ఒకరోజు సీఐ ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకుని ఆ గ్రామ పరిధిలో ఉన్న రాయి సెంటర్ల ప్రజలు, ప్రతినిధులతో అవగాహన సమావేశం నిర్వహిస్తారన్నారు. అంతేకాకుండా ఆయా గ్రామాల ప్రజల సమస్యలు తెలుసుకుంటారన్నారు. జిల్లా నుంచి జాతీయరహదారి ఉందని ఎక్కువగా రోడ్డు ప్రమాదాలతో పాటు, గంజాయి తరలించే సమస్యలు వస్తున్నాయన్నారు. వీటిని తగ్గించడానికి ప్రజల సహకారం కావాలన్నారు. ప్రజల సహకారంతోనే ప్రమాదాలు తగ్గింవచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. కిలో గంజాయి ఎవరివద్దయిన దొరికితే 5, 6 ఏళ్ల జైలు శిక్షపడే అవకాశాలు ఉంటాయని, దీనికోసం గంజాయి పండించవద్దని, అమ్మవద్దని చెప్పారు. ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్న మైక్రో ఫైనాన్స్‌ల ఆగడాలపై దృష్టి పెడతామని, అవసరమైతే దాడులు నిర్వహిస్తామన్నారు. ఉట్నూర్ ఏఎస్పీ కాజల్‌సింగ్ మాట్లాడుతూ ఆదివాసుల సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తామన్నారు. తాము చదువుతుకున్న శిక్షణలో చట్టాలను అమలు చేసే విధంగా శిక్షణ పొందామన్నారు. ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ 1996లో ఉట్నూర్‌లో ప్రొహిబిషనరీ ఎస్సైగా శిక్షణతో ప్రారంభమైన తన ఉద్యోగ ధర్మం 30 ఏళ్లుగా ఆదిలాబాద్ జిల్లాతో అనుబంధం కలిగి ఉన్నానన్నారు. చిన్న సమస్యలు రాయి సెంటర్లలో పరిష్కరించుకుంటారన్నారు.



హాజరైన జిల్లా ఆదివాసీ గిరిజన సంఘాల నాయకులు

ఆదివాసీల చట్టాలను కాపాడాలి: ఆదివాసీ ప్రతినిధులు

జిల్లాపోలీసు అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆదివాసుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఆదివాసీ సంఘాల ప్రతినిధులు, విద్యార్థి సంఘాల నాయకులు, జిల్లా రాయి సెంటర్ అధ్యక్షులు ప్రతీఒక్కరు ఏజెన్సీ ప్రాంతాల ఆదివాసుల చట్టాలను రక్షించాలని కోరారు. గిరిజనులు అమాయకులని, చీటికిమాటికి కేసులు పెట్టవద్దని కోరారు. కేస్లాపూర్ ఘటనకు బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. టైగర్ జోన్ ఏర్పాటుతో గిరిజనులను అటవీశాఖ అధికారులు వేధింపులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. మారుమూల గిరిజన గ్రామాలకు రోడ్లు నిర్మించకుండా అటవీశాఖ అడ్డంకులు చెబుతుందని, అటవీశాఖ అనుమతులు లేకుండానే అన్నిగ్రామాలకు రోడ్లు నిర్మాణం అయ్యేలా చూడాలన్నారు. మహారాష్ట్ర, గుజరాత్ ప్రాంతాల నుంచి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు నకిలీ విత్తనాలు వస్తున్నందున వాటిపై నిఘా పెట్టాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రాయిసెంటర్ అధ్యక్షుడు మేస్రం దుర్గుపటేల్, నాగోబా ఆలయ పీఠాధిపతి మేస్రం వెంకట్రావు, ఐటీడీఏ ఏపీఓ (పీవీటీజీ) మేస్రం మనోహర్, తుడందెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ గోడంగణేష్, సట్ల అశోక్, నగేష్, పురుక బాపురావు, టేకం వసంత్‌రావు, జి.బీ మన్నన్న, పెట్టి మనోజ్, పంద్రాజయవంతరావు, కనకతుకారాం, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గండికోట మొగిలి, ఎస్సైలు మనోహర్, దుబ్బాక సునిల్, పీఎస్ఐ జీవన్‌రెడ్డిలు పాల్గొన్నారు.



బిగుస్తున్న ఉచ్చు



- సీఎంఆర్ ధాన్యం అక్రమార్కులపై మరిన్ని కేసులు
- జిల్లాలో ఇక మిల్లర్ల వంతు
- రంగంలోకి రాజకీయ పెద్ద తలకాయలు
- పెద్దల ఒత్తిళ్లు మొదలయ్యాయంటూ ప్రచారం
- కేసులను నీరుగార్చేందుకు ముమ్మర ప్రయత్నాలు

నిర్మల్, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి) : పౌర సరఫరాలశాఖను కుదిపేస్తున్న సీఎంఆర్ ధాన్యం అక్రమాల వ్యవహారం కొత్తమలుపు తిరుగుతోంది. రాజకీయ అండదండలు పుష్కలంగా ఉన్న కొంతమంది రైస్‌మిల్లర్లు ఇప్పటికే రాష్ట్ర రాజధానికి చేరుకొని అక్కడ చక్రం తిప్పుతున్నట్లు చెబుతున్నారు. వీరికి అండగా అధికార పార్టీకి చెందిన ఇద్దరు నేతలు రక్షణ ప్రయత్నాలను మొదలుపెట్టారంటున్నారు. రికవరీ ఎత్తుగడతో కీలకమైన కేసుల నుంచి ఇటు అధికారులను అటు కొంతమంది రైస్‌మిల్లర్లను తప్పించేందుకు వీరు పావులు కదుపుతున్నారంటున్నారు. గత రెండు రోజుల నుంచి అధికార పార్టీ నేతలతో పాటు పలువురు రైస్‌మిల్లర్లు హైదరాబాద్‌లోనే మకాం వేసి సంబంధితశాఖ ఉన్నతాధికారులపై ఒత్తిళ్ళు మొదలుపెట్టారంటున్నారు. వీరికి సంబంధితశాఖలో కొంతమంది ఉన్నతాధికారులు సైతం పరోక్షంగా సహకరిస్తున్నారన్న వాదనలు వ్యక్తమవుతున్నాయి. మొదట జిల్లాలో జరిగిన ధాన్యం అక్రమాలపై ప్రభుత్వం సీరియస్‌గా స్పందించి అక్రమాల వ్యవహారంలో ఉదాసీనంగా వ్యవహరించిన జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారితో పాటు పౌర సరఫరాల శాఖ మేనేజర్‌ను అలాగే ఓ డీటీని సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ ముగ్గురులో నుంచి ఒకరు గతంలో కూడా మరో జిల్లాలో అక్రమాలకు పాల్పడి సస్పెండ్ అయినట్లు సమాచారం. అప్పట్లో సదరు అధికారి తన పలుకుబడిని అస్త్రంగా ఉపయోగించుకొని సస్పెన్షన్ అయిన కొద్ది రోజుల్లోనే తిరిగి నిర్మల్ జిల్లాకు బదిలీపై వచ్చారంటున్నారు. సస్పెన్షన్‌లు, బదిలీలు, మంచి పోస్టింగుల విషయంలో వీరు ఆరితేరిన వారంటున్నారు. తమకున్న రాజకీయ పలుకుబడితో ఎంతటి వారినైనా అనుకూలంగా మలుచుకుంటూ అన్ని తామై వ్యవహరిస్తున్నారంటున్నారు. జిల్లాలో దాదాపు రూ. 200 కోట్లకు పైగా సీఎంఆర్ ధాన్యం వ్యవహారంలో పెద్దఎత్తున అక్రమాలు చోటు చేసుకున్నట్లు ఫిర్యాదులు వెల్లువెత్తున్నప్పటికీ ప్రభుత్వం కంటితుడుపు చర్యగా కొంతమంది అధికారులను సస్పెన్షన్ చేసి చేతులు దులుపుకున్నట్లు చెబుతున్నారు. ఈ వ్యవహారంలో కీలకంగా వ్యవహరించిన రైస్‌మిల్లర్లపై గానీ సంబంధిత శాఖలో పనిచేస్తున్న సిబ్బందిపై గానీ అలాగే మరికొంతమంది అధికారులపై గానీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదూ సరికదా కనీస స్థాయిలో విచారణ జరగకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఈ వ్యవహారాన్ని నిశితంగా పరిశీలిస్తే తిలా పాపం తలా పిడికెడు అన్న చందంగా పై నుంచి కింది వరకు కీలక వ్యక్తుల ప్రమేయం ఉన్నట్లు కూడా చెబుతున్నారు.

బిగుసుకుంటున్న ఉచ్చు

తీగలాగితే డొంక కదులుతున్న చందంగా జిల్లాలో జరిగిన సీఎంఆర్ ధాన్యం అక్రమాల వ్యవహారం ఆసక్తికరమైన మలుపులు తిరగబోతోందని అంటున్నారు. ఇప్పటికే విజిలెన్స్ విభాగం రంగంలోకి దిగబోతున్నట్లు చెబుతుండగా పోలీసులు, రెవెన్యూశాఖలు సైతం ఇక కేసుల దిశగా యోచిస్తున్నట్లు చెబుతున్నారు. కోట్ల రూపాయల విలువైన ధాన్యాన్ని పక్కదొవ పట్టించిన వారిపై నామమాత్రపు కేసులు పెట్టి అక్రమాల వ్యవహారాన్ని నీరుగార్చే ప్రయత్నాలు కూడా జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. రాజకీయ ఒత్తిళ్లతో కేసులను పక్కదొవ పట్టించే ప్రయత్నాలు ఇప్పటికే మొదలయ్యాయని అంటున్నారు. అయితే ప్రభుత్వం ఒత్తిళ్లను పక్కన పెట్టి లోతైనా విచారణ జరిపితే అసలైన అక్రమార్కులకు ఉచ్చు బిగియకతప్పదని అంటున్నారు.

ధాన్యం గడువు పొడగింపుతోనే అసలు సమస్య

రాష్ట్ర ప్రభుత్వం సీఎంఆర్ ధాన్యం మిల్లింగ్ విషయంలో గడువులను వరుసగా పొడగించడంతోనే అక్రమాలకు ఆస్కారం ఏర్పడిందని అంటున్నారు. 2022 ఖరీఫ్, రబీ సీజన్‌లకు సంబంధించిన సీఎంఆర్ ధాన్యం మిల్లింగ్ గడువును ఇటీవలి వరకు పెంచుతూ రావడంతో రైస్‌మిల్లర్లు ఆ అవకాశాన్ని సద్వినియోగం పేరిట దుర్వినియోగం చేసి కోట్ల రూపాయల అక్రమాలకు తెరలేపారు. గడువు పొడగింపు కారణంగా ఓ ఖరీఫ్, రబీసీజన్‌లకు సంబందించిన ధాన్యం లెక్కలను మిల్లర్లు తలకిందులు చేసి అక్రమాలకు పాల్పడినట్లు అధికారులు చెబుతున్నారు. ఓ సీజన్ కోసం కేటాయించిన ధాన్యాన్ని మరోసీజన్ ధాన్యంగా చూపుతూ అధికారుల కళ్లకు గంతలు కట్టినంత పని చేశారని అంటున్నారు. అధికారులు సైతం లోతుగా ధాన్యం నిల్వలపై విచారణ జరపకపోవడం రైస్‌మిల్లర్లకు కలిసి వచ్చిందని అంటున్నారు. అధికారుల నిర్వాహకంతో పాటు ఇబ్బడి ముబ్బడిగా ధాన్యం కేటాయింపులు జరగడం అలాగే నిల్వ సామర్థ్యం లేకపోవడం కూడా రైస్‌మిల్లర్లకు కలిసి వచ్చినట్లు అయ్యిందని అంటున్నారు. అలాగే కొన్ని చోట్ల ఒకే ప్రాంగణంలో రెండేసి రైస్‌మిల్లులు ఉండడం కూడా స్టాక్ నిల్వలపై స్పష్టత కనబడలేదంటున్నారు. ఓ రైస్‌మిల్లు ధాన్యాన్ని మరో రైస్‌మిల్లు ధాన్యంగా చూపుతూ స్టార్ రిజిస్ట్రార్‌లను సైతం తారుమారు చేశారన్న విమర్శలున్నాయి.

పెద్ద తలకాయలపై ఆరా..

కాగా జిల్లాలో జరిగిన రూ. 200 కోట్లకు పైగా విలువైన సీఎంఆర్ ధాన్యం అక్రమాల వ్యవహారంపై ఎవరెవరి ప్రమేయం ఉండవచ్చనే కోణంలో ఉన్నతాధికారులు అంతర్గత విచారణ జరుపుతున్నట్లు తెలిసింది. సంబందిత జిల్లా ఉన్నతాధికారులతో పాటు రాష్ట్రస్థాయి అధికారులు అలాగే రాజకీయ నాయకుల పాత్రపై కూడా రహస్య విచారణ చేస్తున్నారంటున్నారు. ఈ అంతర్గత విచారణలో వెల్లడయ్యే అంశాల ఆధారంగా ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టవచ్చని అంటున్నారు. రూ. 200 కోట్లకు పైగా విలువైన ధాన్యం పక్కదొవ పట్టినట్లు వెల్లువెత్తుతున్న ఫిర్యాదులపై స్వయంగా పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి సైతం అధికారులు, జిల్లా నేతలతోనూ ఆరా తీసినట్లు విశ్వసనీయ సమాచారం.

రాములోరి కల్యాణానికి గోటి తలంబ్రాలు



కల్లూర్ మార్కండేయ మందిరంలో గోటి తలంబ్రాలు తయారు చేస్తున్న మహిళలు

కుంటాల, ఏప్రిల్, 1 : (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 6న జరగనున్న శ్రీరామ నవమిని పురస్కరించుకొని రాములోరి కళ్యాణానికి కల్లూర్ గ్రామంలో స్థానిక మార్కండేయ మందిరంలో మహిళలు గోటి తలంబ్రాలు తయారు చేశారు. వరి గింజలను గోళ్లతో ఒలిచి వాటి ద్వారా వచ్చే బియ్యం గింజలతో రాములోరి కళ్యాణానికి ఉపయోగించనున్నట్లు పలువురు పేర్కొన్నారు.

అంగరంగ వైభవంగా సామూహిక కుంకుమార్చన



కీర్తన ఆలపిస్తున్న భక్తుడు

భైంసా రూరల్, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కామోల్ గ్రామంలో మంగళవారం సీతారామచంద్ర స్వామి ఆలయంలో శ్రీరామ నవమి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కుంకుమార్చన నిర్వహించారు. హరిమౌనస్వామి రోటిగూడ, ఆలయ అర్చకుడు నరసింహారావు జోషి ఆధ్వర్యంలో వైభవంగా కొనసాగింది. గ్రామంలోని మహిళలు భక్తి శ్రద్ధలతో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. రోజు ఉదయం 4 గంటలకు కాకడ హారతి, భజన కీర్తన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో పాల్గొని తీర్థప్రసాదం స్వీకరించాలని ఆయల కమిటీ సభ్యులు కోరారు.

కొండగట్టుకు హనుమాన్ మాలధారుల పాదయాత్ర

నర్సాపూర్(జి), ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి) : లోకేశ్వరం మండలం రాజూర గ్రామానికి చెందిన 15 మంది హనుమాన్ మాలధారులు మంగళవారం ఉదయం 7 గంటలకు మండల కేంద్రం మీదుగా కొండగట్టు హనుమాన్ ఆలయానికి పాదయాత్ర చేస్తున్నారు. రాజూర నుంచి 160 కిలో మీటర్ల దురాన్ని నాలుగు రోజుల్లో చేరుకుంటామని వారు పేర్కొన్నారు. శ్రీరామ .. జయ రామ... జయ జయ రామ అంటూ వీరి పాదయాత్ర నర్సాపూర్(జి) మండల కేంద్రం మీదుగా కొనసాగింది. గంగాధర్, లాలు, విశ్వతేజ, రమణ, రాజు, తదితరులు ఉన్నారు.

సుబ్రహ్మణ్య ఆలయానికి ఫ్రిడ్జ్ విరాళం

నిర్మల్ కల్చరల్, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి) : శ్రీగిరి క్షేత్రంలోని సుబ్రహ్మణ్య ఆలయానికి ఆదిలాబాద్ రిమ్స్ వైద్యుడు రాజేందర్ 25 వేల విలువ గల ఫ్రిడ్జ్ మంగళవారం విరాళంగా అందజేశారు. సముందర్‌పల్లి కిషన్, గోపాల్‌పేట్ గంగారెడ్డి, దినేష్, భీమ్‌రెడ్డి పాల్గొన్నారు. గిరి క్షేత్రంలో కావడిసేవ, రథోత్సవంలో భక్తులు పాల్గొన్నారు. శ్రావణ్, షాలిని దంపతులు అన్నదానం ఏర్పాటు చేశారు.

బీసీల చలో ఢిల్లీ గోడప్రతుల ఆవిష్కరణ

నిర్మల్ కల్చరల్, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి) : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచాలని కోరుతూ బుధవారం చేపట్టిన చలో ఢిల్లీ గోడప్రతులను బీసీ సంఘ నాయకులు మంగళవారం ఆవిష్కరించారు. నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభు త్వం అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లు పెంచాలని తీర్మానం నేపథ్యంలో కేంద్రం కూడా సానుకూల నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించే పోరు గర్జన విజయవంతం చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు అనుముల భాస్కర్, ప్రధాన కార్యదర్శి శంకర్, నాయకులు పాల్గొన్నారు.

యూనివర్సిటీల భూములు

కార్పొరేట్ సంస్థల ల్యాండ్ బ్యాంక్ కాదు

- తెలంగాణ స్టూడెంట్ అసోసియేషన్ బాసర ట్రిపుల్ ఐటీ విభాగ అధ్యక్షుడు

బాసర, ఏప్రిల్, 1 : (ఆంధ్రజ్యోతి) : దేశ భవిష్యత్తుకు అభివృద్ధికి బాటలు వేసే విద్యార్థులు చదువుకునే విశ్వవిద్యాలయాల భూములు ప్రైవేటు సంస్థలు, కంపెనీల ల్యాండ్ బ్యాంకులు కావని, హెచ్‌సీయూ యూనివర్సిటీ చెందిన భూమిని ప్రభుత్వం బలవంతంగా ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే ప్రయత్నం చేయడం సరికాదని తెలంగాణ స్టూడెంట్ అసోసియేషన్ బాసర ఆర్జీయూకేటీ విభాగ అధ్యక్షులు ఆకాష్‌యాదవ్ ఒక ప్రకటనలో ఖండించారు. ప్రైవేటు ఐటీ ప్రాజెక్టుల కోసం 400 ఎకరాల యూనివర్సిటీ భూమిని వేలం వేసేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో విశ్వవిద్యాలయం యొక్క స్వయంప్రతిపత్తి, పర్యావరణాన్ని రెండింటిని దెబ్బతీస్తున్నట్లు అన్నారు. పోలీసు బలగాలను ఉపయోగించడాన్ని నిరసిస్తున్నట్లు ఈ చర్య ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని చెప్పారు.

ఎస్‌ఎఫ్‌ఐ నేత ముందస్తు అరెస్టు



దిగంబర్‌ను అరెస్టు చేసిన పోలీసులు

తానూర్ , ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి) : ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కన్వీనర్ దిగంబర్‌ను మంగళవారం తానూర్ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. హైదరాబాద్‌లోని సెంట్రల్ యూనివర్సిటీలో జరుగుతున్న విద్యార్థుల ఆందోళనలో భాగంగా ఆయనను ముందుగా అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి మూగజీవాల ప్రాణాలను తీస్తున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ సెంట్రల్ యూనిర్సిటీలో భూములను వేలం వెయ్యవద్దని గత వారం రోజుల నుండి విద్యార్థులు నిరసన చేస్తుంటే వారిని అక్రమంగా అరెస్టు చేస్తున్నారని, యూనివర్సిటీ భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ భూముల జోలికస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు తీవ్రతరం చేస్తామన్నారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న సీపీఐ

నిర్మల్ కల్చరల్, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి) : హెచ్‌సీయూ భూముల రక్షణ కోసం విద్యార్థుల పోరాటం అణచి వేసేందుకు జరుగుతున్న అక్రమ నిర్బంధానికి నిరసనగా మంగళవారం నిర్మల్‌లో సీపీఎం ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనంచేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్గ నాయకులు డి. నూతన్ కుమార్ మాట్లాడుతూ... విద్యావ్యవస్థను ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుట్ర చేస్తోందని ఆరోపించారు. ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని పిలుపునిచ్చారు. ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థులపై నమోదు చేసిన కేసులు ఎత్తి వేయాలని, అరెస్ట్ చేసిన విద్యార్థులను విడుదల చేయాలని, 400ల ఎకరాల భూమిని అమ్మే ఆలోచన తక్షణం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఫసియుద్దీన్, పోశెట్టి, తిరుపతి పాల్గొన్నారు.

సన్న బియ్యం పంపిణీతో పేద ప్రజలకు ప్రయోజనం

కలెక్టర్ అభిలాష అభినవ్



సన్నబియ్యం పంపిణీ చేస్తున్న కలెక్టర్

నిర్మల్ కల్చరల్, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల ప్రయోజనం కోసం సన్న బియ్యం పంపిణీ చేస్తోందని కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మంగళవారం స్థానిక ఆదర్శనగర్ రేషన్ దుకాణం నుండి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేశారు. కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ... రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్క లబ్ధిదారుడికి ప్రభుత్వం 6 కిలోల సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించిందన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసే పోర్టిఫైడ్ బియ్యంలో అనేక పోషక విలువలు, విటమిన్లు ఉంటాయని, ఆరోగ్యాన్ని చేకూర్చుతుందన్నారు. రక్త హీనత, జీర్ణ సమస్యలు తలెత్తకుండా ఉంటాయన్నారు. రేషన్ బియ్యాన్ని ఎవ్వరు దళారులకు అమ్మవద్దని సూచించారు. సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తహసీల్దార్ రాజు, సివిల్ సప్లై అధికారులు, డీలర్ల సంఘ నాయకులు పాల్గొన్నారు.

చామన్‌పెల్లిలో ప్రబలుతున్న విషజ్వరాలు

పట్టించుకోని అధికారులు





చామన్‌పెల్లి గ్రామంలో ఉన్న మురికి గుంట

లక్ష్మణచాంద, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చామన్‌పెల్లి గ్రామంలో ఉన్న మురికికుంట విష జ్వరాలు ప్రబలటానికి కారణమవుతోంది. జనావాసాలకు అతిసమీపంలో ఉండటం వలన ఈ కుంటలో పురుడు పోసుకుంటున్న దోమలు, ఈగలు ఇతర క్రిమికీటకాలు ఈ విష జ్వరాలకు కారణమవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేసవికాలం అయిన ఈ సమయంలో కూడా మురికినీరుతో నిండిన ఈ కుంట మురికి చెరువును తలపిస్తోంది. ఇందులోని దర్గంధం సమీప ఆవాసాలలోని ప్రజలతో పాటు చుట్టు పక్కల గల పంట చేలలో వ్యవసాయ పనులు చేసుకునే ప్రజలను కూడా అనారోగ్యానికి గురి చేస్తుంది. ఈ కారణంగా ప్రబలిన విష జ్వరాలను నియంత్రించుటకు పదే పదే మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నారే తప్ప మురికిని నివారించుట కోసం శాశ్వత పరిష్కారం ఆలోచించటం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. కావునా అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి పెట్టి ఈ మురికిని నివారించాలని కోరుతున్నారు.

మురికికుంటను పూడ్చాలి



గ్రామంలో గల ఈ మురికి కుంటను పూడ్చాలి. అలాగే ప్రత్యామ్నాయ మురికి నీటివ్యవస్థను ఏర్పాటు చేయాలి. గతంలో ఈ విషయాన్ని చాలాసార్లు అధికారులకు తెలి యజేశాం. కానీ ఎలాంటి ప్రయోజనం లేకపోయింది. సంవత్సరం పొడవునా మురికినీరు నిల్వ ఉండటంతో విష జ్వరాలు ప్రబలు తున్నాయి. కావునా అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలి. విష జ్వరాలు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి.

సంతసాగర్‌రెడ్డి, నాయకులు, చామన్‌పెల్లి

ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ చేయాలని నిరసన



వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్న దృశ్యం

ముథోల్, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి) : ప్రతి రైతుకు రెండు లక్షల వరకు రుణ మాఫీ చేయాలని కోరుతూ ముథోల్ అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గైని మురళీమోహన్ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి సర్కార్ మాట్లాడుతున్నదొకటి చేస్తున్నది మరొకటి అన్నారు. రైతులందరికీ రెండు లక్షల వరకు రుణాన్నిమాఫీ చేస్తామని మోసం చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆరోపించారు. రేవంత్ రెడ్డి మాటకు కట్టుబడి ఉండాలని రైతు లక్షల పైగా ఉన్న రైతులందరికీ కూడా రెండు లక్షల వరకు రుణాన్ని మాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నుండి డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం అవుతున్న సర్కార్ రైతులకు ఇచ్చిన మాటను దాటివేయడం మోసగించడమేనని ఆరోపించారు. రైతుల రుణాన్ని మాఫీ చేయకపోతే రైతులు పోరాటాల ద్వారా ప్రభుత్వ మెడలు వంచుతామన్నారు. ఈ కార్యక్రమంతో రైతులు, తదితరులున్నారు.

హైకోర్టు ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా

ప్రమాణ స్వీకారం చేసిన లావణ్య



లావణ్యను అభినందిస్తున్న హైకోర్టు అడ్వకేట్స్

లక్ష్మణచాంద, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చామన్‌పెల్లి గ్రామానికి చెందిన హైకోర్టు అడ్వకేట్ ఎస్‌టి. లావణ్య తెలంగాణ హైకోర్టు అసోసియేషన్ మహిళా ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా మంగళవారం ప్రమాణ స్వీకారం చేసింది. ఇటీవలే జరిగిన అసోసియేషన్ ఎన్నికల్లో అందరి కంటే అత్యధికంగా 1874 ఓట్లు సాధించి సమీప అభ్యర్థిపై 550 ఓట్ల మెజారిటీ సాధించిన ఆమెనుఏ తోటి న్యాయ వాదులు ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. చిన్న వయస్సులోనే అసోసియేషన్ ఎన్నికల్లో విజయం సాధించటం పట్ల ప్రశంసించారు.

వ్యవసాయ బావిలో పడి వ్యక్తి మృతి



వ్యవసాయ బావిలో తేలుతున్న మృతదేహం

నిర్మల్ రూరల్, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి) : వ్యవసాయ బావిలో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని వెంగ్వాపేట్ గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం ఉదయం గంజాల్ ముత్తన్న వ్యవసాయ బావిలో ఒక గుర్తు తెలియని వ్యక్తి శవం కుళ్లిన స్థితిలో దుర్వాసనతో ఉందని సమాచారం రావడంతో అక్కడికి వెళ్లి శవాన్ని వ్యవసాయ బావి నుండి తీయించి, ఆ శవం ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేయగా, చనిపోయిన వ్యక్తి వడ్యాల్ గ్రామానికి చెందిన మామిడి భీమన్న అని తెలుసుకొని అతని కుటుంబీకులకు సమాచారం అందించినట్లు తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు విచారించగా సదరు వ్యక్తి గత కొన్ని రోజుల నుంచి మానసికంగా బాధపడుతున్నాడని, గత నెల 29న సాయంత్రం సమయంలో ఇంట్లో వారికి చెప్పకుండా ఎటో వెళ్లిపోయాడని తెలిపారు. వెంగ్వాపేట్ గ్రామంలో వ్యవసాయ బావిలో కాలకృత్యాలు తీర్చుకునే క్రమంలో ప్రమాదవశాత్తు బావిలో పడి నీటి మునిగి చనిపోయాడని తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లింబాద్రి తెలిపారు.

పద్య వైభవానికి నిర్మల్ జిల్లా కవుల ఎంపిక

భైంసా, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి): పద్యాల ప్రశస్త్యాన్ని తెలియచెప్పేందుకు గాను నిర్వహించే పద్య వైభవానికి జిల్లాకు చెందిన నలుగురు కవులు ఎంపికయ్యారు. ఈ నెల 5వ తేదిన అవధాని భాను ప్రకాశాచార్య ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని అశోక్‌నగర్ సంస్కృతి కేంద్రంలో జరిగే పద్య వైభవ ఆవిష్కరణ మహోత్సవం జరుగనుంది. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి 220 మంది కవులు పద్య వైభవానికి పద్యాలు పంపగా.. ఇందులో నుంచి 180 మంది కవులు ఎంపికయ్యారు. వీరిలో నిర్మల్ కేంద్రానికి చెందిన బొందిడి పురుషోత్తమ్‌రావు, బి. వెంకట్, భైంసా పట్టణానికి చెందిన జాధవ్ పుండలిక్‌రావు పాటిల్, డి. వినాయక్ రావులు ఉన్నారు.